
16లో...

## ఇక్కత్ చేనేత చీరలు, ఫ్యాబ్రిక్ ఉత్పత్తులు మార్కెట్లో ప్రత్యేకమైన బ్రాండ్‌గా ఉండాలి

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

చౌటుప్పల్, మార్చి 20 ప్రభాతవార్త
ఇక్కత్ చేనేత చీరలు, ఫ్యాబ్రిక్ ఉత్పత్తులు మార్కెట్లో ప్రత్యేకమైన బ్రాండ్‌గా ఉండాలని


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 21, మార్చి 2026 | 16 పేజీలు




# నేడే రంజాన్

**ముగిసిన రంజాన్ ఉపవాస దీక్షలు...**

**ఈద్గాల వద్ద ప్రత్యేక నమాజ్‌లు...**

**విద్యుత్ వెలుగుల్లో మసీదులు...**

**ఆనంద సమయాలు చాలా ఉంటాయి మనిషి జీవితంలో... వాటిలో పండుగలు ప్రధానమైనవి. ఇవి అనాదిగా చలామణిలో ఉన్నవే. అయితే ముస్లింలు జరుపుకునే పండుగలు రెండు. ఒకటి ఈదుల్ ఫిత్ర్, ఈదుల్ అజహా... ఈదుల్ ఫిత్ర్ పండుగకు రమజాన్ నెలతో సంబంధం ఉండటంతో అదే పేరుతో రమజాన్ పండుగగా ప్రసిద్ధి గాంచింది. నిజానికి రమజాన్ అనేది సంవత్సరంలోని 12 నెలల్లో, తొమ్మిదో నెల పేరు. నెల మొత్తం ఉపవాసాలు పాటిస్తూ ఖురాన్ పఠిస్తూ,ధర్మబద్ధంగా జీవితాన్ని గడుపుతూ,దానధర్మాలు చేస్తూ, జాగారాలు చేసుకుంటూ సాగే ఉపవాస దీక్ష షవ్వాలు నెలవంక దర్శనమిచ్చిన తర్వాత చేసే నమాజ్ తో ముగిస్తుంది.**

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ

ఉపవాసాలన్నీ పూర్తి చేసి విరమిస్తారు ఆరోజు వారికి పండుగరోజు ఈదుల్ ఫిత్ర్ అవుతుంది. అన్నారు ప్రవక్త సల్లలాహు అలైహి వసల్లం. ఈద్ పండుగ అంటే కరుణామయుడైన అల్లాహ్ కు కృతజ్ఞతలు తెలియజేయడం. ఆయన ప్రసాదించిన వరాలను గుర్తించి, ఆయన అనుగ్రహాల్ని తలుచుకొని విశ్వాసాన్ని స్థిరపరచుకోవటం ఇంకా ధర్మాన్ని బలపరచటం. పండుగ రోజున నిరుపేదలకు ఖిఫిత్రాఖి దానం చెల్లించి పేదల్లో సంతోషాన్ని నింపటం విశ్వాసుల కర్తవ్యం. ఈద్ అనేది అల్లాహ్ తరపున బహుమతులను అందుకునే రోజు.

### పండుగ రోజు నియమాలు

పండుగ రోజు వేకువ జామనే నిద్రలేచి, కాల కృత్యాలు తీర్చుకొని, తలంటు స్నానం

2 లో..


2వ పేజీలో..

## తాగునీటి సమస్య తలెత్తకుండా... ఖరారైన ప్రణాళిక ..

# పూర్తయిన సర్వే

**అవసరమైతే అద్దెకు తీసుకోనున్న బోర్లు**

**గ్రామపంచాయతీ నిధులతో మరమ్మతులు**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ఈ ఏడాది ఫిబ్రవరి మొదటి వారంలోనే ఎండలు పెరిగాయి. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. భూగర్భ నీటిమట్టం అడుగంటుతుంది. వ్యవసాయ బావులు ఎండిపోయాయి. బోర్లలో కూడా నీటిమట్టము తగ్గుతూ వస్తుంది. ఈ సంవత్సరం ఎండలు బాగా ఉంటాయని ప్రస్తుత పరిస్థితులు అవగతం చేస్తున్నాయి. ఈ క్రమంలోనే జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రభుత్వము ముందస్తు చర్యలు చేపట్టగా అధికారులు కార్యాచరణ రూపొందించారు. ఫిబ్రవరిలోనే మిషన్ భగీరథ అధికారులు పలు శాఖల అధికారులతో కలిసి జిల్లా వ్యాప్తంగా ఏ గ్రామాలలో తాగు నీటి సమస్య ఉందో క్షేత్రస్థాయి లో సర్వే చేశారు. ఫిబ్రవరి 2 నుంచి 28 వరకు సర్వే చేపట్టి నీటి ఎద్దడి ఉన్న గ్రామాలను


16వ పేజీలో..

## ఆశాలకు 18వేల వేతనం ఇవ్వాలి

**పట్టణంలో భారీ ర్యాలీ**

**మంత్రి కార్యాలయం ముట్టడి**

**ఆర్డీవో అశోక్ రెడ్డి కు వినతి**

నల్గొండ టౌన్ మార్చి 20, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ 18వేల వేతనం ఇవ్వాలని

## వైద్య ఆరోగ్య శాఖనే కుదిపేస్తున్న..

# అక్రమ డిప్యూటేషన్లు

**నిబంధనలు చిత్తు సిఫారసులకే సింహాసనం**

**ఆగని డిప్యూటేషన్ల పర్వం**

**ప్రభాతవార్త బృందం చేసిన ఫోకస్‌లో అనేక కొత్త విషయాలు వెలుగులోకి**

**సిఫారసు లేక వస్తే క్షణాల్లోనే బదిలీలు**

**రెగ్యులర్ సిబ్బందిని బదిలీ చేస్తూ ఇతర ప్రాంతాల్లోని అధికారులకు, సిబ్బందికి డిప్యూటేషన్ల పై బాధ్యతలు**

**పలుకుబడితో ఇతర జిల్లాలకు డిప్యూటేషన్లపై బదిలీలు**

**వందల మంది సిబ్బంది అక్రమ బదిలీలు**

**సిబ్బంది లేక ఆసుపత్రులు ఖాళీ..**


**ప్రజలకు ఆశించిన స్థాయిలో అందని వైద్యం**

**జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖలో అక్రమ డిప్యూటేషన్ల వ్యవహారం తీవ్ర స్థాయికి చేరుకుంది. జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలను పట్టించుకోకుండా, శాఖలోని కొంతమంది అధికారులు స్వేచ్ఛగా డిప్యూటేషన్ల పేరిట సిబ్బందిని తరలిస్తున్నట్లు బయటపడింది. ప్రభాతవార్త బృందం నిర్వహించిన ప్రత్యేక పరిశీలనలో ఈ దందాకు సంబంధించిన అనేక కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి.

యాదాద్రి భువనగిరి జిల్లాలో 568 పోస్టులు వైద్యారోగ్య శాఖకు మంజూరు అయితే అందులో 268



2 లో..

## నేడే రంజాన్...

### మొదటి పేజీ తరువాయి..

చేసి తప్పకుండా ఫజ్ర్ నమాజ్ చదవాలి. ఉన్న వాటిలో మంచి దుస్తులు ధరించాలి. ఈద్గాకు వెళ్లే ముందు ఫిత్రా దానం చేయాలి. ఈదుగాకు వెళ్లే ముందు బేసి సంఖ్యలో ఖర్జూ రాలు తినాలి. పండుగ నమాజును విశాలమైన ప్రదేశంలో ఈద్గాలో చేయడం మంచిది. ఈద్గాకు వెళ్లే దారిలో గట్టిగా తక్బీర్లు చదవాలి. “అల్లాహ్ అక్బర్, అల్లాహు అక్బర్, లాయిలాహ ఇల్లల్లా హు, వల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్, వాలిలా హిల్ హందు.ఖి ఈద్గాకు ఒకదారి ద్వారా వెళ్లి, తిరిగి మరో దారి ద్వారా రావాలి. పండుగ రోజు తినటం, ఆనందించటం, అనుమతించబడింది. కానీ హద్దులు దాటకూడదు.

**ఈద్ నమాజ్ ఎలా చేయాలి**

అందరూ ఈద్గాకు చేరుకున్న తర్వాత వరుస క్రమంలో బారులు తీరి నిలబడతారు. ఇమామ్ అగ్రభాగంలో నిలబడి ఆరు లేక 12 అదనపు తక్బీర్ల తో రెండు రకాతుల నమాజ్ చేయిస్తాడు. ప్రారంభంలో రెండు రకాతుల ఈద్ నమాజ్ సంకల్పం చేసుకున్న తర్వాత, మొదటి రకాతు నమాజ్ ప్రారంభంలో తక్బీర్ చెప్పాలి. తర్వాత ఇంకా 6 లేదా ఏడు తబీర్లు చెప్పాలి. హజ్రత్ ఆయేషా (ర) ఆధారంగా, ఈదుల్ ఫిత్ర్ , ఈదుల్ అజహా నమాజులో మొదటి రకాతుల్లో ఏడు తక్బీర్లు, రెండో రకాతులో ఐదు తక్బీర్లు ఉంటాయి.రుకూ తక్బీర్లు తప్ప. తర్వాత సూరే ఫాతిహా చదవాలి అదే రకాతులో సూరే ఖాఫ్ లేదా సూరే అలా చదవాలి. రెండో రకాతుకు నిలబడ్డప్పుడు అల్లాహు అక్బర్ చెప్పి పూర్తిగా నిలబడ్డ తర్వాత ఐదు తక్బీర్లు చెప్పాలి. తర్వాత సూరే ఫాతిహా చదివి తర్వాత సూరే ఖమర్ లేదా అల్ గాషియహ్ ప్రవక్త (స) చదివే వారిని అన్నారు .ఇలా నమాజులోనే అన్ని సందర్భాల్లో వెనుక బారులు తీరిన భక్తులంతా ఇమామ్ ను అనుసరిస్తారు. తరువాత ఇమాం మెంబర్ (వేదిక) ఎక్కి ఖురాన్, హదీస్ వెలుగులో ప్రస్తుత పరిస్థితులను అన్వయిస్తూ సమాజానికి మార్గదర్శకం చేస్తాడు. చివరిగా దువా చేసి ఒకరినొకరు ఆలింగనాలు చేసుకుంటూ ఈద్ ముబారక్ చెప్పుకుంటారు.

**తఖబలల్లాహు మిన్న వమిన్కుం**

(అల్లాహ్ మా నుంచి మరియు మీ నుండి మన మంచి పనులు స్వీకరించు గాక). ముస్లిం సోదరులందరూ తమ అపరాధాలు మన్నిం చమని, సన్మార్గంలో నడపమని, సమస్త మాన వాళి సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, వ్యాధులు, కరువు కాటకాలనుండి, దారిద్రం నుండి తమను తమ దేశాన్ని యావత్ భూ ప్రపంచాన్ని రక్షించమని విశ్వ మానవాళినం తటిని కాపాడమని కడుదీనంగా అల్లాహ్ ను వేడుకుంటారు. ఈ విధంగా ఈదుల్ ఫిత్ర్ పండుగ సమాజంలో ఒక చక్కని ప్రేమ పూరితమైన సామరస్య కుసుమాలను వికసింప చేస్తుంది. దైవభక్తిని, దైవభీతిని, బాధ్యతా భావాన్ని, జవాబుదారీతనాన్ని ఇంకా అనేక సుగుణాలను జనింప చేస్తుంది.

## వైద్య, ఆరోగ్యశాఖనే కుదిపేస్తున్న అక్రమ డిప్యూటేషన్‌లు

### మొదటి పేజీ తరువాయి..

ఖాళీలు కనిపిస్తున్నాయి. జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రికి 98 పోస్టులు మంజూరు అవుతే అందులో సగానికి పైగా ఖాళీలు ఉన్నట్లు తెలుస్తుంది. అడ్డ గూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెగ్యులర్ వైద్యుని డిప్యూటేషన్ పై ఇతర ప్రాంతాలకు బదిలీ చేయడంతో అక్కడికి మరో ప్రాంతం నుంచి డిప్యూటేషన్ పై వచ్చి విధులు నిర్వహించాల్సిన పరిస్థితి కొనసాగుతుంది. దీంతో ఇక్కడ డెలివరీలు అంతంత మాత్రమే నమోదు అయ్యాయి. చౌటుప్పల్ మండలం తంగడపల్లి పిహెచ్సిలో ఐదుగురు స్టాఫ్ నర్సుల్లో ముగ్గురు ఇతర ప్రాంతాల్లోని పి హెచ్ సి లకు డిప్యూటేషన్ పై బదిలీ అయ్యారు. తుర్కపల్లి పిహెచ్సిలో ఫార్మసిస్ట్ జిల్లా కేంద్రానికి డిప్యూటేషన్ పై వెళ్లడంతో రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ల్యాబ్ అసిస్టెంట్ లేకపోవడంతో ఇక్కడ రక్త నమూనాలు రోగుల నుంచి సకాలంలో సేకరించలేకపోతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి .రామన్నపేట మండలం మునిపంపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డిప్యూటేషన్ పై ఏఎన్ఎం ,ఎంపీహెచ్ఏ ఫిమేల్ ను బదిలీ చేయడంతో డెలివరీలు ఒకటి కూడా నమోదు కాలేదు. యాదగిరిగుట్ట పిహెచ్సిలో 20 మంది సిబ్బందిని ఇతర ప్రాంతాలకు డిప్యూటేషన్ పై బదిలీ చేసినట్లు తెలుస్తుంది .ఇతర ప్రాంతాల నుంచి కేవలం ఇద్దరు సిబ్బంది మాత్రమే డిప్యూటేషన్ పై పై వచ్చి సేవలందిస్తున్నట్లు సమాచారం. రాజపేట మండలంలో కొంతమంది సిబ్బందిని డిప్యూటేషన్ పై ఇతర ప్రాంతాలకు బదిలీ చేయడంతో స్థానికంగా రోగులకు ఆశించిన స్థాయిలో సేవలు అందడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇది ఇలా ఉండగాజిల్లాలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉన్నప్పటికీ, అవసరం లేని ప్రాంతాలకు డిప్యూటేషన్ల పేరుతో బదిలీలు జరగడం గమనార్హం. సిఫారసులు ఉన్నవారికి గంటల్లోనే ఆర్డర్లు జారీ అవుతుండగా, సాధారణ సిబ్బంది మాత్రం ఏళ్ల తరబడి ఒకేచోట పనిచేస్తున్నారు.జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా ఎటువంటి డిప్యూటేషన్లు చేయరాదని ఆదేశించినప్పటికీ, వాటిని పూర్తిగా పట్టించుకోకుండా అధికారులే నిర్ణయాలు తీసుకుంటున్నారు. అధికారికంగా కలెక్టర్ చేసిన బదిలీలు 10 మందిని కూడా దాటకపోతే, శాఖ అధికారులు మాత్రం వందమందికి పైగా సిబ్బందిని డిప్యూటేషన్‌లపై పంపినట్లు సమాచారం.ఒకే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి దాదాపు 20 మంది సిబ్బందిని డిప్యూటేషన్‌లపై పంపించడం తీవ్ర విమర్శలకు దారితీసింది. దీంతో ఆ కేంద్రంలో వైద్య సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ప్రాథమిక చికిత్స కోసం కూడా ఇతర మండలాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.జిల్లా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో కీలక విభాగాలు సిబ్బంది లేక ఖాళీగా కనిపిస్తున్నాయి. వైద్యాధికారులు, నర్సింగ్ సిబ్బంది లేకపోవడంతో అత్యవసర సేవలు కూడా అందక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.పలుకుబడి ఉన్న కొందరు సిబ్బంది ఇతర జిల్లాలకు సైతం డిప్యూటేషన్‌లపై వెళ్లిపోతుండగా, అవసరం ఉన్న ప్రాంతాల్లో పనిచేయాల్సిన వారు విధులకు దూరమవుతున్నారు. ఈ వ్యవహారంలో సిఫారసులు, మధ్యవర్తిత్వం ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.డిప్యూటేషన్ల దందా కారణంగా గ్రామీణ ఆరోగ్య వ్యవస్థ పూర్తిగా దెబ్బతింది. ఏఎన్ఎంలు ,స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు లేక ప్రజలు కనీస వైద్యం కోసం కూడా ఇబ్బందులు పడుతున్నారు. గర్భిణీలు, వృద్ధులు అత్యంత ప్రభావితమవుతున్నారు.ఈ అక్రమ డిప్యూటేషన్‌లపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. మొత్తంగా, నియంత్రణ లేకుండా కొనసాగుతున్న ఈ డిప్యూటేషన్‌ల వ్యవహారం వైద్య ఆరోగ్యశాఖ ప్రతిష్టను దెబ్బతీస్తూ, ప్రజల ఆరోగ్య హక్కులకే ముప్పుగా మారింది. వెంటనే ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని పారదర్శక విధానం అమలు చేయాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**కలెక్టర్ ఆదేశాలు లేకుండానే కొనసాగుతున్న డిప్యూటేషన్ల వ్యవహారం....**

జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా ఎటువంటి డిప్యూటేషన్‌లు చేయరాదని స్పష్టంగా ఆదేశించినప్పటికీ, ఆ ఆదేశాలు కాగితాలకే పరిమితమయ్యాయి. అధికారికంగా కలెక్టర్ చేసిన బదిలీలు 10 మందివి దాటకపోతే, శాఖలోని కొంతమంది అధికారులు మాత్రం వందమందికి పైగా సిబ్బందిని డిప్యూటేషన్‌లపై పంపినట్లు సమాచారం. ఎందుకు సంబంధించిన వివరాలపై ఇటీవల బదిలీ అయిన జిల్లా పాలనాధికారి డిప్రెషన్ల అక్రమ బదిలీలపై ఆరా తీయగా పూర్తి నివేదికతో అందజేయడంతో అసలు గుట్టు రట్టు అయింది. జిల్లా కలెక్టర్ కు అందజేసిన 103 డిప్యూటేషన్ల ల్లో కేవలం 12 మందివి మాత్రమే పరిపాలన నిర్వహణలో భాగంగా కలెక్టర్ అనుమతితో జరిగినట్లు తేట తెల్లం అయినట్లు విశ్వసనీయంగా తెలిసింది.జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలోని ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి 20 మంది సిబ్బందని డిప్యూటేషన్ బదిలీ చేసినట్లు ప్రభాతవార్త ఫోకస్ లో వెళ్ళాలి కావడంతో తీవ్ర చర్చిని అంశంగా మారింది.. దీంతో ఆ కేంద్రంలో వైద్య సేవలు పూర్తిగా దెబ్బతిన్నాయి. గ్రామీణ ప్రజలు ప్రాథమిక చికిత్స కోసం కూడా కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోంది.

**కీలక విభాగాలు సిబ్బంది లేక ఖాళీ...**

జిల్లా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు వంటి కీలక విభాగాల్లో వైద్యాధికారులు, నర్సింగ్ సిబ్బంది లేక ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి. అత్యవసర సేవలు కూడా సరిగా అందక రోగులు ఇబ్బందులు పడుతున్నారు.

**పలుకుబడి ఉన్నవారికే ప్రాధాన్యం...**

పలుకుబడి ఉన్న కొందరు సిబ్బంది ఇతర జిల్లాలకు సైతం డిప్యూటేషన్‌లపై వెళ్తుండగా, అవసరం ఉన్న ప్రాంతాల్లో పనిచేయాల్సిన వారు మాత్రం విధులనుంచితప్పించుకుంటున్నారు. ఈ వ్యవహారంలో మధ్యవర్తులు, సిఫారసుల వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సేవలు దెబ్బతిన్న గ్రామీణ ఆరోగ్యం...డిప్యూటేషన్‌ల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు పూర్తిగా క్షీ ణించాయి. ఏఎన్ఎంలు లు, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు లేని పరిస్థితుల్లో ప్రజలకు కనీస వైద్యం కూడా అందడం లేదు. గర్భిణీలు, వృద్ధులు అత్యధికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**విచారణకు డిమాండ్...**

ఈ అక్రమ డిప్యూటేషన్‌ల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని ప్రజాసంఘాలు, స్థానిక నాయకులు డిమాండ్ చేస్తున్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**అధికారుల సమాధానం ఏంటి?...**

ఈ విషయంపై ఉన్నతాధికారులను సంప్రదించగా, అవసరాల మేరకు తాత్కాలికంగా డిప్యూటేషన్‌లు ఇచ్చాం మనిని సమాధానం ఇస్తున్నప్పటికీ, వాస్తవ పరిస్థితులు మాత్రం భిన్నంగా ఉన్నాయని తెలుస్తోంది. మొత్తం మీద, నియంత్రణ లేకుండా జరుగుతున్న ఈ డిప్యూటేషన్‌ల దందా వైద్య ఆరోగ్యశాఖ పనితీరును తీవ్రంగా దెబ్బతీస్తుండగా, ప్రజల ఆరోగ్య హక్కులకే ముప్పుగా మారింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని పారదర్శక విధానం తీసుకురావాల్సిన అవసరం ఉంది.

## తాగునీటి సమస్య తలెత్తకుండా... ఖరారైన ప్రణాళిక పూర్తయిన సర్వే

### మొదటి పేజీ తరువాయి..

గుర్తించారు. జిల్లాలోని అన్ని గ్రామాలలో తాగునీటి వనరుల వివరాలను సర్వే ఆధారంగా అధికారులు నమోదు చేసుకున్నారు. ఈ క్రమంలోనే చేపట్టాల్సిన పనులను గుర్తించి నిధులు ఏ మేరకు అవసరమైతాయో ప్రణాళిక రూపొందించారు. జిల్లాలో 486 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఫిబ్రవరిలో చేపట్టిన సర్వే ఆధారంగా 2,662 పనులకు గాను రూ. 6.46 కోట్లు అవసరమవుతాయని అధికారులు తాగునీటి ప్రణాళిక సిద్ధం చేశారు. ఆయా గ్రామాలలో త్రీఫేస్, సింగిల్ ఫేస్ మోటార్లను మరమ్మతులు చేయనున్నారు. నీరు తక్కువగా పోస్తున్న బోర్ల మరమ్మతులు జరిపించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గ్రామాల్లో పైప్ లైన్లు లీకేజ్ అవుతే మరమ్మతులు చేయాలని నిర్ణయించారు. రానున్న రెండు మూడు నెలలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఎక్కడ కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకునేలా అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. చేతిపంపుల రిపేర్లు, నీటి ట్యాంకుల మరమ్మతులు, గృహాలకు నల్లాల బిగించే కార్యక్రమం, మోటార్ల మరమ్మతులు, పైపులైన్ల లీకేజీలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి 2,662 పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు 6.46 కోట్లు అవసరమని ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ పనులు జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ ఒకటి నుంచి 15 వరకు పూర్తి చేయాలని అధికారులు చర్యలు చేపట్టారు. మరమ్మతులకు కావలసిన సామాగ్రి కొనుగోలు చేసుకుని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. నల్లగొండ జిల్లాలో 869 గ్రామపంచాయతీలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఎక్కడ తాగునీటి సమస్య ఉందో క్షేత్రస్థాయిలో గుర్తించిన అధికారులు ముందస్తు చర్యలను తీసుకుంటున్నారు. ఆవాస గ్రామాలలో కూడా తాగునీటి సమస్యను గుర్తించారు.

## భద్రాచలంలో పెను విషాదం

**గోదావరిలో ఐదుగురు బీటెక్ విద్యార్థుల గల్లంతు**

**ముగ్గురి మృతదేహాలు లభ్యం**

**మరో ఇద్దరికి కోసం గాలింపు**

**కుటుంబాల్లో ఆవేదన వెల్లువ**

**ఉగాది సెలవులు.. శాశ్వత వేదనగా మారిన రోజు**

భద్రాచలం ప్రభాతవార్త

భద్రాచలం పట్టణంలో ఉగాది పండుగ సందడి విషాదంగా మారింది. స్నేహితులతో సరదాగా గడపడానికి వచ్చిన బీటెక్ విద్యార్థుల గుంపు, గోదావరిలో స్నానం చేస్తూ ప్రమాదానికి గురయ్యారు. ఆనందంగా ప్రారంభమైన రోజు, క్షణాల్లోనే కన్నీటి కథగా మారింది.

**సెల్ఫీ సరదా.. ప్రాణాలు తీసిన ప్రవాహం**

గోదావరి నది ఒడ్డున ఫోటోలు తీసుకుంటూ ఉన్న యువకులు అకస్మాత్తుగా ప్రవాహంలో చిక్కుకున్నారు. ఏడుగురిలో ఇద్దరు ఈత తెలిసి బయటపడగా, ఐదుగురు నీటిలో మునిగిపోయారు. కళ్లముందే స్నేహితులు మునిగిపోవడం చూసిన యువకుల రోదనలు హృదయ విదారకంగా మారాయి.

**ముగ్గురి మృతదేహాలు లభ్యం.. ఇంకా ఇద్దరి కోసం గాలింపు**

పోలీసులు, గజఈతగాళ్లు, ప్రత్యేక రిస్క్యూ బృందాలు సంఘటన స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టాయి. సాయంత్రానికి ముగ్గురి మృతదేహాలు లభ్యమవ్వగా, మరో ఇద్దరి కోసం తీవ్రంగా శోధన కొనసాగుతోంది. ఈ ఘటనతో భద్రాచలం పట్టణం మొత్తం విషాదంలో మునిగిపోయింది.

**పూజలు చేసి.. తిరిగిరాని లోకానికి**

ఈ యువకులు ఉదయం దేవాలయ దర్శనం చేసి, సంప్రదాయ పూజలు నిర్వహించి వచ్చారు. కానీ అదే రోజు ఇలాంటి విషాదం చోటుచేసుకోవడంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. చదువులో ముందున్న యువకులు ఒక్కసారిగా మాయమవ్వడం అందరినీ కలిచివేసింది.

**లోతు అంచనా తప్పిదమే కారణమా?**

ఇటీవల ఇసుక తవ్వకాల కారణంగా నది లోతు మారిందని స్థానికులు చెబుతున్నారు. సరైన అవగాహన లేకుండా నీటిలోకి దిగడం, సెల్ఫీలపై మక్కువ ఈ ప్రమాదానికి దారితీసినట్టు తెలుస్తోంది. ఈ ఘటన నదీ తీరాల్లో భద్రతా చర్యల అవసరాన్ని మరోసారి గుర్తు చేసింది.ఈ ఘటన కేవలం ప్రమాదం మాత్రమే కాదు.. ఎన్నో కుటుంబాల కలలు క్షణాల్లో కూలిపోయిన విషాద గాథ. నవ్వుతూ వెళ్లిన పిల్లలు, నిశ్శబ్దంగా మారిన ఇళ్లను వదిలి వెళ్లిపోయారు. గోదావరి అలలు మింగేసింది కేవలం ఐదుగురు యువకులనే కాదు.. వారి కుటుంబాల ఆశలను కూడా.

# వీబీజీ రామ్ జీ చట్టం రద్దు చేయాలి

## తెవ్యకాసం రాష్ట్ర కార్యదర్శి నారి ఐల య్య

**చిట్యాల రూరల్, మార్చి 20, ప్రభాతవార్త :** వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గ్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్) ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి పాత మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకాన్ని కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (తెవ్యకాసం) రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య డిమాండ్ చేశారు. చిట్యాల మండలం పిట్టంపల్లి, వెలిమినేడు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన సంఘం నాయకులతో కలిసి శుక్రవారం పరిశీలించి కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు వల్ల వ్యవసాయ పనులు లేని కాలంలో వందలాది కుటుంబాలకు ఉపాధి లభిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు భరించడం వల్ల గ్రామపంచాయతీలు, రాష్ట్ర ప్రభుత్వంపై భారం లేకుండా అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. ఈ నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్లు, చెరువుల అభివృద్ధి, పాఠశాల భవనాలు, మరుగుదొడ్ల నిర్మాణం వంటి పనులు జరిగాయని, యువతకు ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ వంటి ఉద్యోగాలు కూడా లభించాయని చెప్పారు. కొత్త చట్టంతో పని దినాలు పెంచినట్టు ప్రచారం చేస్తున్నప్పటికీ, నిధుల బాధ్యత నుంచి కేంద్రం తప్పుకుంటోందని, రాష్ట్రంపై భారాన్ని మోపుతోందని ఆరోపించారు.



వ్యవసాయ సీజన్‌లో పనులను నిలిపివేయడం, కూలీలకు ఉన్న హామీలను తగ్గించడం వంటి నిర్ణయాలు తీసుకున్నారని విమర్శించారు. రెండు వందల రోజులు పని దినాలు కల్పిస్తూ.. గతంలో 90 శాతం నిధులు కేంద్ర బడ్జెట్లో, రాష్ట్ర బడ్జెట్లో 10 శాతం ఉండేలా పాత విధానాన్నే అమలు చేయాలని కోరారు. పాత ఉపాధి హామీ చట్టం-2005ను పునరుద్ధరించాలని, లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ మేరకు పిట్టంపల్లి, వెలిమినేడు గ్రామాల్లోని పంచాయతీల్లో సర్పంచులు అందే అండాలు రాములు, బొంతల చంద్రారెడ్డిలకు వేర్వేరుగా అర్జీలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, మండల కార్యదర్శి మెట్టు పరమేష్, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వేముల ప్రభుత్వ విప్‌గా నియామకంపై హర్షం

### ఉరుమడ్లలో బాణసంచా కాల్చి సంబరాలు

### వేములను కలిసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**చిట్యాల రూరల్, మార్చి 20, ప్రభాతవార్త :** నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రభుత్వ విప్‌గా నియమితులైన సందర్భంగా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం రాత్రి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి పంపిణీ చేసి, బాణసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. శుక్రవారం నకిరేకల్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి, పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పల్లపు బుద్ధుడు, పోలగోని నరసింహ, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, వార్డు సభ్యులు జన్నపాల శ్రీను, పాకాల దినేష్, మేడబోయిన స్వాతి శ్రీనివాస్, మందుగుల పార్వతమ్మ, మర్రి పూలమ్మ, శంకరయ్య, రూపని సాయికుమార్, నాయకులు జన్నపాల గోపాల్, చెరుకు యాదమ్మ, నడింపల్లి గోపాల్, గుత్తా రవీందర్ రెడ్డి, పాకాల బచ్చయ్య, పెద్దులు, వెంకటేష్, రమేష్, నరసింహ, రామకృష్ణ, మల్లేష్, వెంకన్న, కోనేటి నరసింహ, లక్ష్మయ్య, రాము, కుమార్, రవి, అంతటి వెంకటేశం, శంకరయ్య, మర్రి రమేష్, సత్తయ్య, శ్రీశైలం, బోయ స్వామి, సోమయ్య, అంతటి నాగరాజు, నరేష్, పాకాల రమేష్, చంద్రయ్య, వంశీ, దస్తగిరి, పాలకూరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్

## కట్టంగూర్ సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్



**కట్టంగూర్, మార్చి 20, ప్రభాతవార్త,** మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పర్వదినం అని కట్టంగూర్ సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం మండలకేంద్రం లోని మసీదులో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో వారు స్థానిక ముస్లింలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ఎంతో నియమ నిష్ఠలతో ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని, హిందూ ముస్లింల ఐక్యతతో ముందుకు సాగాలని, అలాంటప్పుడే సమాజం బలంగా ముందుకు వెళుతుందన్నారు. రంజాన్ మాసం అంటే ఓపిక, ప్రేమ, సహనం అని ఇవి అన్ని పాటిస్తూ ముస్లిం సోదరులకు దీక్షను కొనసాగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇమామ్, నిసార్, జానీ, సలీం, జావేద్, ఇర్ఫాన్, గౌస్, జాఫర్, అజమ్ఖాన్, అక్బర్ సలీం, లతీఫ్, యాసిన్, రజాక్, సోనూ, ఆటో సలీం తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి దైద రవీందర్ ఘన నివాళులు

**కట్టంగూర్, మార్చి 20, ప్రభాతవార్త,**



కట్టంగూర్ మండలంలోని ఎరసానిగూడెం గ్రామానికి చెందిన కడారి జానయ్య యాదవ్ కుమారుడైన కడారి శివాజీ యాదవ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి మృతదేహానికి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి రూ. 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా దైద రవీందర్ వెంట ఎరసానిగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాపాల రాఘవరెడ్డి, కొమ్మనబోయిన శంకర్ యాదవ్, చెరుకు యాదయ్య, వార్డు సభ్యులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, గంగాదేవి నాగమ్మ, లింగస్వామి, ముప్పిడి శిరీష శంకర్, నాయకులు బండారు నరేష్, ముప్పిడి నరసింహ, కర్రు నరసింహ, యాపాల వెంకటరెడ్డి, కడారి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు

## - పంచాంగ శ్రవణం, పచ్చడి వితరణ

**నార్కెట్‌పల్లి, ప్రభాతవార్త మార్చి 20:** శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని నార్కెట్‌పల్లి పట్టణంలోని శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో శుభాకాంక్షల మధ్య వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా వేద పండితులు సంప్రదాయ పద్ధతిలో పంచాంగ శ్రవణం నిర్వహించి, నూతన సంవత్సర ఫలితాలను భక్తులకు వివరించారు. పంచాంగ శ్రవణం అనంతరం వాసవి క్లబ్ మరియు వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి వితరణ కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. భక్తులకు పచ్చడి పంపిణీ చేస్తూ ఉగాది పండుగ యొక్క ఆధ్యాత్మిక, సాంప్రదాయ ప్రాముఖ్యతను నిర్వాహకులు వివరించారు. ఈ కార్యక్రమానికి పాల్వాయి భాస్కరరావు, నల్గొండ నాగరాజు, పసునూరి శ్రీశైలం, మంచికంటి శ్రీను పచ్చడి దాతలుగా సహకారం అందించారు. వాసవి క్లబ్ మరియు వాసవి వనిత క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రెసిడెంట్లుగా మంచికంటి సంతోష్ కుమార్, అంజలి దుర్గా, సెక్రటరీలుగా పసునూరి సంపత్ కుమార్, సుమ, ట్రెజరర్లుగా గర్రె వెంకన్న, పల్లెర్ల నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# రైలుకట్ట వద్ద ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలు

## - గ్రామస్తుల్లో ఆందోళన



**నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 20** మండలంలోని ఎల్లారెడ్డిగూడెం శివారులో శేరుబావిగూడెం వెళ్లే రహదారిలో రైలుకట్ట సమీపంలో మేడి పాపయ్య. వ్యవసాయ బావి దగ్గర ఉన్న పొలంలో విద్యుత్ తీగలు క్రిందికి ప్రమాద కరంగా వేలాడుతూ కనిపిస్తు న్నాయి. ఈ పరిస్థితి కారణంగా ఎప్పుడైనా తీవ్రమైన ప్రమాదం సంభవించే అవకాశ ముందని స్థానికులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకంగా, ఆ రహదారిలో రైతులు, పాదచారులు, వాహనదారులు తరచుగా రాకపోకలు సాగిస్తుండటంతో ప్రమాదం మరింత పెరిగింది. వర్షాకాలంలో లేదా గాలి వేగంగా వీచే సమయంలో ఈ తీగలు తెగిపడే ప్రమాదం ఉందని గ్రామస్థులు చెబుతున్నారు. ఇప్పటికే పలుమార్లు సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినా సరైన చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో వెంటనే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తీగలను సరిచేయాలని, ప్రమాదాన్ని నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటారో లేదో చూడాల్సి ంది.

# మెయిన్ రోడ్డు దగ్గర ట్రాక్టర్ బ్యాటరీ వైర్ దొంగిలించిన గుర్తుతెలియని వ్యక్తులు

**ఆత్మకూర్ ఎం మార్చి 20 ప్రభాతవార్త.**



ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో తిమ్మాపురం మెయిన్ రోడ్డు దగ్గర ఇంటి పక్కన ఉన్న ట్రాక్టర్ బ్యాటరీని .వైర్లు కట్ చేసి డాక్టర్లు ఉన్న సామాగ్రిని గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించుకు పోయారు. బాధితుడు నాగం నరసింహారెడ్డికి చెందిన ట్రాక్టర్ బయట పెట్టడంతో గమనించిన గుర్తు తెలియని వ్యక్తులు ట్రాక్టర్ లో ఉన్న సామాగ్రిని దొంగి లించారని బాధితుడు పోలీస్ స్టేషన్ లో పిటిషన్ ఇవ్వడంతో సిఐ హనుమంతు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# ఘనంగా శ్రీరామ హోమం తులసి పూజ

**కట్టంగూర్ మార్చి 20, ప్రభాతవార్త ,**



శ్రీరామనవమి వేడుకలు వసంత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక శ్రీలక్ష్మీనారాయణ స్వామి దేవస్థానంలో రెండవ రోజు ఉత్సవమూర్తులకు షోడశోపచార పూజలు, సీతమ్మవారికి తులసి పూజ, అనంతరం శ్రీరామహోమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పూజారి రామడుగు శ్రీనివాసశర్మ, శశిరేఖ దంపతులు, ఇల్లెందుల రామమూర్తి సంధ్యా దంపతులు, కడవేరు కృష్ణవేణి, కొత్త శోభ, గుండు రూప, ఇల్లందుల మణెమ్మ, బండారు నాగమ్మ, కాపుగంటి స్వరాజ్యం, ప్రవళిక, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.




## పేద ముస్లింలకు అండగా మదీనా ఎడ్యుకేషనల్ సొసైటీ.....



. కోదాడ, మార్చి 20, ప్రభాతవార్త:

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని నిరుపేద ముస్లిం కుటుంబాలకు మదీనా ఎడ్యుకేషనల్ సొసైటీ చేయూతనిచ్చింది. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో 26వ వార్డు కౌన్సిలర్ నేహా నాజ్, సొసైటీ అధ్యక్షులు అహ్మద్ మోలానా నాద్వి కలిసి 100 మందికి నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ పేదలందరూ పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో సొసైటీ ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. అహ్మద్ మోలానా నాద్వి మాట్లాడుతూ ప్రతి ఏటా తమ సొసైటీ తరఫున సామాజిక బాధ్యతగా ఈ సాయం అందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులోనూ తమ సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాగ్దాద్, ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



మునగాల , మార్చి 20, ప్రభాతవార్త

: మండల పరిధిలోని ముకుందాపురం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు నిర్వహించిన ఒకరోజు ఉపాధ్యాయ పాత్ర పలువురిని ఎంతగానో ఆకట్టుకుంది. విద్యార్థుల ను ఎంఈఓ అభినందించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండెం వీరస్వామి ,సర్పంచ్ కొల్లాపూరి రాములమ్మ, ఉపసర్పంచ్ నర్ర శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులు జుకూరి వెంకటేశ్వర్లు, ఎస్ బిక్షం, ఎస్ నాగార్జున, నాగలక్ష్మి ,డి. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులు రంజాన్ పండుగ ఘనంగా జరుపుకోవాలి.



... కోదాడ, మార్చి 20, ప్రభాతవార్త :

మున్సిపల్ పరిధి లోని సాల్వర్గంగ్ పేట లోని ఈద్గా వద్ద రంజాన్ ప్రార్థనలకు కోదాడ మునిసిపల్ పాలక వర్గం అన్ని ఏర్పాట్లు చేస్తుందని మునిసిపల్ చైర్మన్ కుసుమ వెంకట్ రత్నం బాబు అన్నారు. శుక్రవారం ఈద్గా వద్ద ముస్లిం ల ప్రార్థన లకు మున్సిపల్ పాలక వర్గం ఆధ్వర్యం లో జరుగుతున్న ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. వేసవి తీవ్రత కు టెంట్లు, మంచి నీరు,కూర్చునేందుకు సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. పరిసరాలు శుభ్రం చేసి బ్లీచింగ్ చల్ల లన్నారు.మునిసిపల్ అధికారులు, సిబ్బంది ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ముసిం లు రంజన్ పండుగ ఘనంగా జరుపుకోవాలన్నారు.ముందస్తుగా ఈద్ ముబారక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లీశ్వరి, కమీషనర్ రమాదేవి,కౌన్సిలర్ లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని బాబు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం..



..... కోదాడ, మార్చి 20, ప్రభాతవార్త :

స్థానిక స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని పబ్లిక్ క్లబ్ నందు శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. స్వర్గీయ పైడిమర్రి జానకి జ్ఞాపకార్థం మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్యబాబు మార్గదర్శకత్వంలో, హైదరాబాద్ మలక్పేట్ యశోద హాస్పిటల్ సౌజన్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.సుమారు 4,000 రూపాయల విలువైన ఈసీజీ మరియు 2డి ఎకో పరీక్షలను రోగులకు ఉచితంగా నిర్వహించారు. కార్డియాలజీ, డయాబెటిక్ మరియు ఆర్థో స్క్రీనింగ్ విభాగాలకు చెందిన నిపుణులు 500 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా పైడిమర్రి సత్తిబాబు మాట్లాడుతూ, సామాన్యులకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతోనే మెగా హెల్త్ క్యాంపు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సెక్రటరీ ప్రవీణ రాజశేఖర్, ఒరుగంటి కిట్టు, ఉపాధ్యక్షులు సుధాకర్, పైడిమర్రి వెంకటనారాయణ, వ్యవస్థాపకులు గాదంశెట్టి శ్రీను, పైడిమర్రి నారాయణరావు, కొత్తూరు శ్రీనివాసరావు, మేళ్లచెరువు కిషోర్, ఇమ్మడి రమేష్, శంకర్ రావు,హనుమంతరావు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ సివిల్ విద్యార్థినికి గేట్ జాతీయ స్థాయి పరీక్షలో ర్యాంక్.

కోదాడ, మార్చి 20, ప్రభాతవార్త:



స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసుకున్న అప్పన్న ఉషారాణి కి 2026వ సంవత్సరం ప్రకటించిన ఫలితాలలో ఆలిండియా గేట్ పరీక్ష లో 7106 ర్యాంక్ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ పెరుమాళ్ళ గాంధీ శుక్రవారం తెలిపారు. ఈ ర్యాంక్ ద్వారా జాతీయ స్థాయి లో ప్రతిష్టాత్మకమైన విద్యా సంస్థలు అయినటువంటి ఐఐటీ, ఎన్ఐటి వంటి విద్యాసంస్థల్లో ఎంటెక్ విద్య పూర్తి చేయుటకు అర్హత సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ జాతీయ స్థాయి పరీక్ష అయిన గేట్ లో ర్యాంక్ సాధించిన విద్యార్థిని ని కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ ,కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పెరుమాళ్ళ గాంధీ, కళాశాల డైరెక్టర్ నాగార్జునరావు విభాగాధిపతి లక్ష్మణ్, సివిల్ అధ్యాపక సిబ్బంది, అభినందించారు.

## రాష్ట్ర బడ్జెట్లో విద్యకు ప్రాధాన్యత

కోదాడ టౌన్ మార్చ్ 20 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి రూ. 26674 కోట్లు కేటాయించడం విద్యా రంగాన్ని బలోపేతం చేయడానికి దోహదపడుతుందని సామాజిక విశ్లేషకులు,ప్రభుత్వ ఉపాధ్యాయులు బడుగుల సైదులు అభిప్రాయం వ్యక్తం చేశారు.బడ్జెట్ నందు విద్యా రంగానికి 8. 22 శాతంగా కేటాయించడం ఆహ్వానించదగిన పరిణామన్నారు దీంతో ప్రభుత్వ రంగంలో విద్య అందించడానికి ప్రాథమిక పాఠశాల చేయడానికి ప్రభుత్వం కొత్త పథకాలు ప్రవేశపెట్టినట్లు అయిందన్నారు ప్రధానంగా యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, ప్రీ ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ పథకంతో పాటు ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడం అభినందనీయమని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఆర్థిక సహాయం అందజేత

నడిగూడెం, మార్చి 20, ప్రభాతవార్త



: రత్నవరం గ్రామానికి చెందిన అనంతు నరసయ్య ఇటీవల మృతి చెందడంతో రేణుకేర్ ఫౌండేషన్ సభ్యులు ముందుకు వచ్చి మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. వ్యవస్థాపకులు మిరియాల శ్రీను, మంగమ్మ లు ముందుకొచ్చి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి రేణుక చేతుల మీదుగా రూ. 2000 ఆర్థిక సహాయం, 50 కేజీల బియ్యం అందజేశారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహాయ సహకారాలు అందిస్తామన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ఫౌండేషన్ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## భోజన పథకానికి బడ్జెట్ కేటాయింపు

నడిగూడెం, మార్చి 20, ప్రభాతవార్త

:తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో పేద, బడుగు,బలహీన వర్గాల విద్యార్థినీ విద్యార్థులు విద్యనభ్యసిస్తున్న రాష్ట్రంలోని 430 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 2026 27 విద్యా సంవత్సరం నుండి మధ్యాహ్న భోజన పథక అమలుకు బడ్జెట్ కేటాయింపులు చేయడం చాలా హర్షించదగ్గ విషయం అని నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అర్థశాస్త్రం లెక్చరర్ గా పనిచేస్తున్న డాక్టర్ జానీ పాషా అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొత్తం బడ్జెట్ 3,24,234 కోట్లు కాగా దీనిలో విద్యారంగానికి 26,674 కోట్ల రూపాయల తో 12.1 బడ్జెట్ కేటాయింపులు చేయడం అభినందనీయమన్నారు.గత సంవత్సరం 23,108 కోట్లు( 7.57 ) కేటాయించినప్పటికీ ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల కోసం బడ్జెట్లో కొత్తగా రెండు పథకాలు ప్రవేశ పెట్టారని అన్నారు. దీనిలో బ్రేక్ ఫాస్ట్ పథకం ,మధ్యాహ్న భోజన పథకం అమలుకు బడ్జెట్ కేటాయింపులు చేశారని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం విద్యారంగం పట్ల తీసుకుంటున్న నిర్ణయాలు భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

## కార్మిక వ్యతిరేక బడ్జెట్

నడిగూడెం, మార్చి 20, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక వర్గానికి వ్యతిరేకంగా ఉందని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న అన్నారు. అంగన్వాడి, మున్సిపల్, మధ్యాహ్న భోజనం, ఆటో కార్మికులకు బడ్జెట్లో మొండి చేయి చూపారని విమర్శించారు. అధికారంలోకి వచ్చే ముందు కాంగ్రెస్ కార్మికులకు ఎన్నో హామీలు ఇచ్చి అమలు చేయలేదన్నారు. బడ్జెట్లో నిధులు కేటాయించకపోతే హామీలు ఎలా నెరవేరుతాయి అని అన్నారు. అంగన్వాడి, ఫీల్డ్ అసిస్టెంట్లు, మధ్యాహ్నం భోజన కార్మికులు, వివో ఏ, ఆర్పీలకు వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. నెలకు 26వేల రూపాయలు వేతనం ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. అసంఘటిత కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని ఆటో కార్మికులకు భృతి ఇవ్వాలని అన్నారు. కార్మికుల సంక్షేమానికి బడ్జెట్ కేటాయింపుల్లో ప్రభుత్వము మొండి చేయి చూపిందని విమర్శించారు.

## సమస్యల పరిష్కారం కోసమే ప్రజా పాలన

మునగాల, మార్చి 20, ప్రభాతవార్త :



సమస్యల పరిష్కారం కోసమే ప్రజాపాలన నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ తెలిపారు. ప్రజా పాలన 99 రోజుల లో భాగంగా మునగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. మెగా హెల్త్ క్యాంప్ ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం విద్య వైద్య సేవలందించడంలో ముందుంటుందన్నారు. గ్రామాల్లోని మౌలిక వసతులు కల్పన ప్రజా పాలన లో పరిష్కారం జరుగుతుందన్నారు. మెగా క్యాంపు లో 230 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అనారోగ్యంగా ఉన్నవారికి మందులు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమం లో డిఎంహెచ్వో పెండెం వెంకటరమణ , డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఎమ్మార్వో సరిత ,ఎంపీడీవో దీన్ దయాల్, ఉప సర్పంచ్ కాసర్ల వెంకట్, రిటైర్డ్ ఎంఈఓ రవి డాక్టర్లు జనరల్ మెడిసిన్ డాక్టర్ మణికుమార్ స్త్రీల వైద్య నిపుణురాలు డా. రేఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ బడుగుల యశ్వంత్ కంటి వైద్య నిపుణులు డాక్టర్ రంజిత్ కుమార్ ,ఎముకల కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ రాజు ,పి ఎస్ సి వైద్యాధికారులు డాక్టర్ రవీందర్, పుష్ప పి ఎస్ సి స్టాఫ్ ఏఎన్ఎమ్స్ తదితరులు పాల్గొన్నారు.

# 23 నుండి వార్డు సభ్యుల శిక్షణ

**తిపురారం, మార్చి 20. ప్రభాతవార్త:**

పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు గ్రామ పంచాయతీ నిర్వా హణ గ్రామ పంచాయతీల అభివృద్ధి లో తమ పాత్రను పోషించేందుకు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖల చట్టాలపై అవగాహన కల్పించేందుకు ఈనెల 23 నుండి ఏప్రిల్ 4 వరకు రెండు విడత ల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి తెలిపారు. శుక్రవారం ఆమె ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ మండలంలోని 32 గ్రామపంచాయతీ లోని 270 వార్డు సభ్యులకు స్థానిక రైతు వేదికలో నిర్వహించే శిక్షణ కార్యక్రమ షెడ్యూల్ ని ఆమె విడుదల చేశారు. ఈనెల 23నుండి 28వరకు(5రోజులు) త్రిపురారం, అంజనపల్లి, అన్నారం, బాబు సాయి పేట, బెజ్జి కల్, దుగ్గేపల్లి, కామారెడ్డిగూడెం, కంపాలపల్లి, కొణతాలపల్లి, మర్రిగూడెం, నీలాయి గూడెం, పెద్దదేవులపల్లి, రాగడప, సత్యనారాయణపురం, బృందావనపురం, కంప సాగర్, ఈనెల 30 నుండిఏప్రిల్ 4 వరకు (5రోజులు )వస్రా ం తండా, బడాయి గడ్డ, మాటూర్, అల్వాల పా డ్, బొర్రాయిపాలెం, చెన్నాయి పాలెం, డొంక తండ, కాపు వారి గూడెం, కుంకుడు తండా,లచ్య తండా,లోక్యా తండ, పలుగు తండా, రాజేంద్రనగర్, రూప్లతండ,సత్యం పాడు తండా, అప్పలమ్మ గూడెం గ్రామాల పరిధిలోని వార్డు సభ్యులకు నిర్వహించే శిక్షణా కార్యక్రమానికి వార్డు సభ్యులందరూ హాజరయ్యేలా సంబంధిత పంచాయతీ కార్యదర్శులు తగు చర్యలు చేపట్టాలన్నారు. ఆమె వెంట కార్యాలయ పర్యవేక్షకులు పేర్ల ఊర్మిళ, ఇంచార్జి ఎం పి ఓ వల్లాల శివ, సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్ లున్నారు.




## గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం



**నిడమనూరు ప్రభాతవార్త మార్చి 20**

నిడమనూరు మండలంలోని తుమ్మడం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా పది లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఎడవెల్లి విక్రమ్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ప్రభుత్వంగ్రామాల అభివృద్ధి ముఖ్య లక్ష్యంగా పనిచేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుర్రి వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ పోతుగంటి అప్పయ్య, వార్డు మెంబర్లు బాధనబోయిన రాంబాబు, గంగుల శ్రీనివాస్, రామిశెట్టి సైదులు, దూరపల్లి రాజు, కట్టబోయిన పాపయ్య, బాధనబోయిన వెంకన్న, రావుల వెంకన్న, కొప్పోజు కొండల్ గ్రామ సెక్రటరీ లింగయ్య, కోటేశ్వరరావు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన పాండురంగ రెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 20:**

అనుముల మండలం కొరివేణిగూడెం గ్రామానికి చెందిన శీతా రాములు ఇటీవల గ్రానైట్ బండలతో ట్రాక్టర్ లోడ్ వేసుకొని వెళ్ళుతుంటే దారి మధ్యలో ట్రాక్టర్ ఒక ప్రక్కకి ఒరిగి కింద పడిపోయాడు. దీంతో శీతా రాములుకి యాక్సిడెంట్ అయ్యి కాలు విరగడంతో చామల జయంత్ రెడ్డి ద్వారా బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి విషయం తెలుసుకొని శుక్రవారం సన్ రైస్ హాస్పిటల్ కి వెళ్లి వారి భార్య శీతా వెంకటమ్మని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మేడా సైదిరెడ్డి, ఇస్రం నగేష్, శీతా నాగరాజు, శీతా వెంకటయ్య, సైదమ్మ, బుసిరెడ్డి ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్రంపోడు లో మండల స్థాయి బ్యాట్మింటన్ టోర్నమెంట్ ప్రారంభం

**గుర్రంపోడు, మార్చి 20,ప్రభాతవార్త :**



గుర్రంపోడు మండల కేంద్రంలోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి 9వ వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన మండల స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. స్థానిక క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహించిన ఈ పోటీలకు మండలంలోని పలువురు దాతలు తమ వంతు సహకారాన్ని అందించడంతోపాటు శుక్రవారం క్రీడా పోటీలను కూడా ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో మేడి వెంకన్న ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మరియు గుర్రంపోడు గ్రామ ఉపసర్పంచ్ మేకల కోటిరెడ్డి , బొడ్డుపల్లి జగదీష్ , చామ్లేడు మాజీ సర్పంచి చాడ చక్రవర్తి పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ప్రథమ బహుమతి: ..10,016/ (మేడి వెంకన్న, కాంగ్రెస్ పార్టీ గుర్రంపోడు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు) ద్వితీయ బహుమతి: ..6,016/ (మేకల నాగిరెడ్డి జ్ఞాపకార్థం) మేకల కోటిరెడ్డి గుర్రంపోడు ఉపసర్పంచ్, తృతీయ బహుమతి: ..4,016/ (బి.ఎం.ఆర్ ట్రేడర్స్, బొడ్డుపల్లి జగదీష్) నిర్వాహకులు మాట్లాడుతూ, స్వామివారి కళ్యాణ మహోత్సవ వేళ ఇటువంటి క్రీడా పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందని, యువత క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమం లో క్రీడా నిర్వాహకులు వెలుగు సత్యనారాయణ, నారోజు శ్రీకాంత్, పాతనబోయిన భాస్కర్, వడ్డే గోని రాంబాబు, చలమల్ల మనోహర్, వడ్డే గోని సైదులు, ముడుసు ప్రశాంత్, ఒడ్డగోని మల్లేష్ , లక్ష్మణ్ పాల్గొన్నారు

## 18 సిలిండర్లు స్వాధీనం

**హాలియా ప్రభాతవార్త మార్చి 20**



హాలియా పట్టణంలో ఎన్ఫోర్స్మెంట్ అధికారులు శుక్రవారం దాడులు చేసి అక్రమంగా వినియోగిస్తున్న 18 గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా గృహ అవసరాల కోసం ప్రభుత్వం కేటాయించే సిలిం డర్లను వాణిజ్య అవసరాలకు వాడుతున్నారన్న సమాచారంతో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు టిఫిన్ సెంటర్లు, టీ స్టాళ్ళు, రెస్టారెంట్లలో సోదాలు చేపట్టి అక్రమంగా వినియోగిస్తున్న 18 సిలిండర్లను స్వాధీనం చేసుకొని షాపు నిర్వాహకులపై 6 ఏ కేసులు నమోదు చేసినట్లు డీఎస్ఓ వెంకటేశ్వర్లు తెలిపారు. గృహ వినియోగ సిలిండర్లను ఇతర అవసరాలకు వినియోగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దాడుల్లో ఎన్ఫోర్స్మెంట్ అధికారులు డిటిసిఎస్ లు ముక్తార్, దీపక్ కుమార్, మొబీన్ నల్ల, సైదులు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బికెపాడు లో సీసీ రోడ్లు ప్రారంభం



**నిడమనూరు ప్రభాతవార్త మార్చి20**

మండలంలోని బొక్క మంతల పహాడ్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ క్రింద ఐదు లక్షల పనులు సీసీ రోడ్లతో అమిత్ రెడ్డి వేణుధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధర్మవరపు వెంకన్న, ఉప సర్పంచ్ రేఖా నారాయణ, ఆవుల సైదులు, కొండేటి కృష్ణయ్య, జక్కా యాదగిరి, షేక్ సుభాని, ధర్మారపు, వెంకటమ్మ, రమణ పల్లి శ్రీను, ఆవుల జానయ్య, మై నేమ్ రామచంద్రయ్య, రేఖ వెంకన్న, చింతమల పద్మయ్య, వెప్పకన్న, అలమెంటు లక్ష్మయ్య, చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి రేఖ లింగయ్య, జెల్లపల్లి ఎర్రయ్య, హనుమంతు, రామ్మూర్తి, నవీన్, లింగారెడ్డి, అనిల్, తదితరులుపాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రభుత్వ విప్



**తుర్కపల్లి, మార్చి 20 ప్రభాతవార్త**

తుర్కపలిలోని మజీద్ ఏ మునీర్ లో శుక్రవారం ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని మహమ్మద్ జహంగీర్ ,మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ గౌస్ ల ఆధ్వర్యంలో చేసిన ఇఫ్తార్ విందులో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.మసీదులో ప్రత్యేక పూజలు నిర్వహించారు..అనంతరం రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, సర్పంచులు సోముల వెంకటేశం, సున్నాల రఘు, జేరిపోతుల కరుణాకర్ , భూక్య రాజారాం నాయక్, పట్టణ అధ్యక్షుడు బోరెడ్డి మహిపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ పల్లె నరేష్ గౌడ్,,మజీద్ సదర్, జహంగీర్ ,అమీనా సదర్ గౌస్, పదో వార్డు సభ్యుడు, నజీర్, మస్తాన్, జహంగీర్, బురాన్, సలీం, యూసుఫ్, మాజిద్ పాల్గొన్నారు

## మహేందర్ గౌడ్ స్వగృహంలో ఇఫ్తార్ విందు

**రాజాపేట మార్చి 20 ప్రభాతవార్త**

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ శుక్రవారం రాత్రి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షులు తయ్యాబలి మిగిలిన ముస్లిం సోదరులు, రాజపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, డాక్టర్ చింతల రవి దంపతులు, పుంటికూర మహేష్, రేగు సిద్ధులు గోలనకొండ బిక్షపతి, ఆంజనేయులు, పొట్టబత్తిని వెంకటేశం తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**పెద్దవూర మార్చి 20 ప్రభాతవార్త**




రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని పెద్దగూడెం స్టేజిసమీపంలో గురువారం రాత్రిచోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం పెద్దవూర మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన నడ్డి శివ (19) అతను రాత్రి అందాజ 08.40 సమయంలో తన యొక్క మోటార్ సైకిల్ తిశ28 తిళి 2916 గల దానిపై లింగంపల్లి నుంచి బయలుదేరి పెద్దగూడెం స్టేజి వద్దకు వెళుతుండగా పెద్దగూడెం స్టేజి సమీపంలోకి వెళ్ళగా అదే సమయంలో హాలియా వైపు నుండి పెద్దవూర కు వెళ్తున్న ఒక లారీ నెంబర్ గిళీ 05గిని 9747 గల దాని డ్రైవర్ తడకల రాముడు ళి/్న వనపర్తి జిల్లా అను అతను లారీని అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ వెళ్లి శివ యొక్క మోటార్ సైకిల్ ఎదురుగా ఢీ కొట్టినాడు. దాంతో శివ తలకి,ఇతర చోట్ల తీవ్ర గాయాలు అయి అక్కడికక్కడే చనిపోయినాడు. మృతుడు శవాన్ని నాగార్జునసాగర్ పోస్టుమార్టం కోసం తరలించారుశుక్రవారం మృతుడి తండ్రి నడ్డి శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడమైనదని హెడ్ కానిస్టేబుల్ ఇద్దయ్య తెలిపారు తెలిపారు.

## మెగా హెల్త్ క్యాంపు

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 20:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సందర్భంగా శుక్రవారం హాలియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మెగా హెల్త్ క్యాంపును నిర్వహించారు. ఈ మెగా హెల్త్ క్యాంపును మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డిలు ప్రారంభించారు. మెగా క్యాంపులో జనరల్ మెడిసిన్ 63 మంది, గైనకాలజీలో 45 , ఆర్థోపెడిక్లో 38 మంది, పెడియాటికల్ లో 32 మంది, డెంటల్ లో 29 మంది, ఆప్తమాలజీలో 45 మంది మొత్తం 252 మంది పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హాలియా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్, వెంపటి శ్రీనివాస్, హాలియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వి.రామకృష్ణ, గైనకాలజిస్ట్ డాక్టర్ సుచరిత, జనరల్ మెడిసిన్ డాక్టర్ వి భరత్ సింగ్, అప్తామాలజిస్ట్ డాక్టర్ శ్రీనీత, పీడియాట్రిస్ట్ డాక్టర్ హైందవి, డేంటిస్ట్ డాక్టర్ లావణ్య, లైన్స్ క్లబ్ నెంబర్ నులక వెంకట్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పి.వెంకటేశ్వర్లు, సూపర్వైజర్ హెల్త్ అసిస్టెంట్లు సైదులు, జావీద్, స్టాఫ్ నర్స్ కనకదుర్గ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 950 సర్వే నెంబర్లో గల ఇళ్లపై అపోహలు సృష్టిస్తున్న బిఆర్ ఎస్ నాయకులు

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేష్



**మోటకొండూర్, మార్చి 20, ప్రభాత వార్త:**

మండల కేంద్రంలోని 950 సర్వే నెంబర్లో గల ఇళ్లపై బిఆర్ ఎస్ నాయకులు అపోహలు సృష్టిస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్ అన్నారు. ఆయన శుక్రవారం విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ ఏ రోజు మండల కేంద్రం గురించి గాని, మండలం గురించి గానీ పట్టించుకోక మండల కేంద్రంలోని 950 సర్వే నెంబర్ లో గల ఇళ్లపై హైడ్రా ప్రయోగిస్తారని అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజల మధ్య లేనిపోని అపోహలు సృష్టిస్తూ ప్రజలను భయ బ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు.సాక్షాత్తు అసెంబ్లీలోనే ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నిషేదిత భూములు, ఇండ్ల స్థలాలగురించి ప్రస్తావించి గ్రామ కంఠంలో ఇల్లు నిర్మించుకున్న వారందరికీ పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు.ఆర్డీవో ప్రభుత్వ అధికారులు కూడా ఇట్టి నిషేదిత భూముల, ఇండ్ల విషయమై ఎటువంటి అపోహలు చెందవద్దని ప్రజలకు వివరణ కూడా ఇచ్చారని,ఈ మధ్యకాలంలో మాల్గడ్డ చౌరస్తా నందు భూముల విలువలు ఫ్లాట్ల విలువలు విపరీతంగా పెరిగినందున జీర్ణించుకొని బి ఆర్ఎస్ నాయకులు 950 సర్వే నెంబర్లు గల ఇండ్లను కూలగొడతారని అసత్య ప్రచారాలు చేసి ప్రజల మధ్య అపోహలు సృష్టించి ప్లాట్ల మార్కెట్ విలువను రియల్ ఎస్టేట్ రంగాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్ర మంలో జిల్లా జనరల్ సెక్రటరీ కొంత మోహన్ రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ నెమ్మాని సుబ్ర హ్మణ్యం,జిల్లా నాయ కులు భూమండ్ల శ్రీని వాస్,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు కొప్పుల వెంకటరెడ్డి మాజీమ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం పట్టణ అధ్య క్షులు బుగ్గ కొమురయ్య మాజీ ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్, నాయకులు పేరబో యిన కార్తీక్, బాల్ద వెంకటేష్, భూమండ్ల ఇస్తారి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలు



**కొండమల్లేపల్లి,మార్చి20,ప్రభాతవార్త:**

కొండమల్లేపల్లి శ్రీ కోదండ రామస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి కల్యాణం,జాతర జరగనున్నట్టు కొండమల్లేపల్లి శ్రీ సీతారామ చంద్రమోళీశ్వర,శ్రీఅయ్యప్ప దేవస్థానం కమిటీ వారు తెలిపారు.ఈనెల 26 గురువారం రోజున గణపతిపూజ,నవగ్రహ హోమంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతుండగా,27 శుక్రవారం మధ్యాహ్నం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం,అదే రోజు రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు.అదేవిధంగా 28 శనివారం రోజున రథోత్సవం గ్రామ వీధుల్లో సీతారాముల ఊరేగింపు మహోత్సవం జరుగనున్నట్లు ఆలయ కమిటీ ఒక ప్రకటనలో తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి తరించగలరని వారు పేర్కొన్నారు.

## డిసిసి కార్యదర్శులుగా ముగ్గురి నియామకం

**తల్లాడ, మార్చి 20, ప్రభాతవార్త**

డిసిసి కార్యదర్శులుగా తల్లాడ మండలానికి చెందిన ముగ్గురిని నియమిస్తూ డిసిసి అధ్యక్షుడు నియామక పత్రాలు అందజేశారు. వైరా మార్కెట్ కమిటి వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న కాపా సుధాకర్‌ను డిసిసి కార్యదర్శిగా నియమించారు. నిన్నటి వరకు సొసైటీ డైరెక్టర్‌గా ఉన్న గోవిందు శ్రీనివాసరావును కూడా డిసిసి కార్యదర్శిగా నియమించారు. అంబేద్కర్‌నగర్ ఉప సర్పంచ్‌గా ఉన్న మర్సకట్ల బాబూరావు కూడా డిసిసి కార్యదర్శి జాబితాలో చోటు లభించింది.

## గ్యాస్ అక్రమ దందాపై కొరడా ఝుళిపించిన ...సివిల్ సప్లై డిటి రఘునందన్

**చండూరు,మార్చి20,ప్రభాతవార్త:**

గ్యాస్ అక్రమ దందాను ఉపేక్షి ంచే ప్రసక్తే లేదని,అవసరం అయితే క్రిమినల్ కేసు నమోదు చేయడం జరుగుతుందని పౌర సరఫరాలశాఖ డిటీ మాచన రఘునందన్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన చండూరులో ఆకస్మిక తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ చండూరులో ఒక వ్యక్తి వద్ద కొన్ని ఖాళీ సిలిండర్లుఉండటమే గాక ఇతరుల గ్యాస్ పాస్ పుస్తకాలను అనధికారికంగా కలిగి ఉన్నట్టు తెలిపారు.అతని ఇంట్లో కూడా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్‌లు ఎక్కువగా ఉండటం అనుమానాలకు తావు ఇవ్వడంతో గ్యాస్ పాస్‌పుస్తకాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.సదరు వ్యక్తి తాను గతంలో గ్యాస్ దందా చేసింది నిజమేనని,పౌర సరఫరాలశాఖ ఎన్ఫోర్స్మెంట్ దాడులలో పట్టుబడడటం జరిగిందని,ఇపుడు చేయటం లేదని ఒప్పుకున్నట్టు రఘునందన్ వివరించారు. ఒకే ఇంట్లో ఉన్న ఇద్దరు వ్యక్తులకు డబుల్ గ్యాస్ కనెక్షన్ ఉండటం,గ్యాస్ ఏజన్సీ నుంచి అధికంగా సిలిండర్‌లు తీసుకుని దందా చేసే అవకాశం ఉందని రఘునందన్ అనుమానం వ్యక్తం చేశారు.ఈ తనిఖీల్లో పౌర సరఫరాలశాఖ ఓఎస్డీ రావుల అంజయ్య పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా అందజేత



**నడిగూడెం, మార్చి 20, ప్రభాతవార్త**

:నడిగూడెం గ్రామానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ ఎస్కె. ఇసహాక్ తన ఉదారతను చాటుకున్నారు. అదే గ్రామానికి చెందిన విద్యార్థిని నాజ్మీన్ గత విద్య సంవత్సరం లో పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి టాపర్‌గా నిలిచిన సందర్భంగా, ఆమెను అభినందిస్తూ ఆ కుటుంబానికి పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని వారికి రంజాన్ తోఫా అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లిలో పశువుల సంత బహిరంగ వేలం



**కొండమల్లేపల్లి,మార్చి20,ప్రభాతవార్త:**

కొండమల్లేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో 2026-27 సంవత్సరానికి గాను పశువుల సంత రుసుము వసూలు చేసుకునే హక్కు కోసం బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు కార్యదర్శి ధాకునాయక్,సర్పంచ్ ఎపసునూరి యుగేందర్ శుకవ్రారం తెలిపారు. ఈ నెల 25న ఉ అధికారుల సమక్షంలో ఈ వేలం ప్రక్రియ జరుగుతుందని వారు ఒక ప్రకటనలో తెలిపారు.వేలంలో పాల్గొనే వారు పంచాయతీకి ఎలాంటి పాత బాకీలు ఉండకూడదని, రూ. 5,00,000 అంతకంటే ఎక్కువ విలువ గల స్థిరాస్తి కలిగి ఉన్నట్లు తహసీల్దార్ ధృవీకరణ పత్రం సమర్పించాలని తెలిపారు..ఆసక్తి గల వారు ఈ నెల 24వ తేదీ సాయంత్రం లోపు రూ. 10లక్షలు డి.డి. రూపంలో పంచాయతీ కార్యాలయంలో జమ చేయాలన్నారు. సంతలో పశువుల అమ్మకంపై ప్రతి వంద రూపాయలకు రూ. 5 చొప్పున, మేక/గొర్రె/గుర్రం/గాడిదలకు ఒక్కొక్కటికి రూ. 150 చొప్పున వసూలు చేసేందుకు అనుమతి ఉంటుందని పేర్కొన్నారు.వేలం దక్కించుకున్న వారు 1/4 వంతు సొమ్మును ఏప్రిల్ 1వ తేదీ లోపు చెల్లించి అగ్రిమెంట్ చేసుకోవాలని, మిగిలిన మొత్తాన్ని నిర్ణీత వాయిదాల్లో డిసెంబర్ 31, 2026 లోపు చెల్లించాల్సి ఉంటుందన్నారు..నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా,ధరావత్తు సొమ్మును వెనక్కి ఇవ్వబోమని అధికారులు స్పష్టం చేశారు.ఆసక్తి గల వారు మరిన్ని వివరాల కోసం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.ఈ కార్యకమ్రంలో ఎంపిడివో సుధీర్ కుమార్,కొడిదల పద్మ వెంకటయ్య,ప్రవీణ్ ,తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు



**మర్రిగూడ మార్చి 20 ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదంలో ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొనగా మర్రిగూడ వాసికి నాంపల్లి మండలం పులికుంట్ల గ్రామ వాసికి తీవ్ర గాయాలు అయ్యాయి ఇద్దరి పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించారు స్థానికులు పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం మర్రిగూడ వాస్తవ్యులు నూకల చిన యాదయ్య పొలం పనుల నిమిత్తం మర్రిగూడ నుండి బైక్ పై వెళ్తుండగా మాల్ నుండి మర్రిగూడ వైపు పూరేనా గుట్ట మూలమలుపు కాల్వ వద్ద మరో బైక్ పై నాంపల్లి మండలం పులికుంట్ల గ్రామానికి చెందిన దాసరి సైదులు అనే వ్యక్తి అతివేగంతో ఎదురుగా వస్తున్న యాదయ్య బైకును ఢీ కొట్టింది దీంతో నూకల చిన్న యాదయ్య రక్తస్రావంతో తీవ్ర గాయాలై పడిపోయాడు స్థానికులు ఎరుగండ్లపల్లి సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ కు సమాచారం అందించారు వెంటనే అంబులెన్స్ లో మాల్ ఆసుపత్రికి తరలించారు పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాదు ఆసుపత్రికి క్షతగాత్రులను తరలించారు మర్రిగూడ నూకల చిన్న యాదయ్య తల్లి మారెమ్మ ఫిర్యాదు మేరకు మర్రిగూడ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం కృష్ణారెడ్డి తెలిపారు

## గ్రామంలో ప్రతి ఇంటికి రక్షి త మంచినీటి అందించడమే లక్ష్యం



**చింతపల్లి,మార్చి20,ప్రభావార్త:**

గామంలో ప్రతి ఇంటికి సురక్షి త మంచినీటిని అందిస్తామని హరిజనాపురం సర్పంచ్ తంగెళ్ల రామకృష్ణ తెలిపారు.చింతపల్లి మండల పరిధిలోని హరిజనాపురం గ్రామంలో మిషన్ భగీరథ మంచినీటి సరఫరాలో భాగంగా నూతన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం పనులను శుక్రవారం గ్రామస్తులు,అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో పెరిగిన జనాభాకు అనుగుణంగా తాగునీటి సరఫరాను మెరుగుపరచడానికి ఈ ట్యాంక్ ఎంతో దోహదపడుతుందన్నారు. నిర్ణీత గడువులోగా నాణ్యమైన ప్రమాణాలతో నిర్మాణాన్ని పూర్తిచేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తెస్తామని అన్నారు.వేసవికాలంలో గ్రామంలో ప్రజలు మంచినీటికి ఇబ్బంది పడకుండా ప్రతి ఇంటికి మిషన్ భగీరథ మంచినీటిని అందించడం జరుగుతుందని ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించదానికి అందరి సహకారంతో కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ శేఖర్,ఉప సర్పంచ్ కె.లక్ష్మయ్య,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండండి

**తల్లాడ, మార్చి 20, ప్రభాతవార్త**

క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు సూచించారు. మల్లవరం గ్రామంలో శుక్రవారం సర్పంచ్ కటికి కిరణ్‌కుమార్ సమక్షంలో ఏర్పాటు చేసిన క్షయ వ్యాధి గుర్తింపు మహాక్యాంప్‌లో సుబ్బారావు మాట్లాడుతూ క్షయ వ్యాధిపై ఎలాంటి అపోహలు పెట్టుకోకూడదని, ప్రజలు అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలో క్షయ నిర్ధారణ క్యాంప్‌లు నిర్వహించాలన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులు, పాలకులైన వేళ..!



**చిట్యాల రూరల్, మార్చి 20, ప్రభాతవార్త :**
చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని విజయవాణి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యా యులు, పాలకులు, అధికారులుగా పాత్రలను పోషిస్తూ తమ ప్రతిభను ప్రదర్శించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాల నిర్వహణను విద్యార్థులే చేపట్టి అందరినీ ఆకట్టుకున్నారు. ప్రిన్సిపల్ గా వీరమల్ల హరిణి, విద్యాశాఖ మంత్రిగా సాహు నిర్మల్, ఎమ్మెల్యేగా రణదీప్, జడ్పీ చైర్మన్ గా శివప్రసాద్, జిల్లా కలెక్టర్ గా వర్షిత, డిప్యూటీ కలెక్టర్ గా తనుశ్రీ, జిల్లా విద్యాధికారిగా సిరివెన్నెల, మండల విద్యాధికారిగా శివాని బాధ్యతలు నిర్వహిస్తూ పాఠశాల, తరగతులను పర్యవేక్షించారు. పలువురు విద్యార్థులు ప్రత్యేక అలంకరణలో ఉపాధ్యాయులను అనుకరిస్తూ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ అరూరి రాజు, ప్రిన్సిపల్ వలిగొండ శంకర్ బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వరూప, సంగీత, సుజాత, స్రవంతి, ఇందిర, కవిత, స్వాతి, తజియా సుల్తానా, ప్రేమలత, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలు అమలు చేయాలి : బీజేపీ డిమాండ్

**నార్కెట్‌పల్లి, ప్రభాతవార్త మార్చి 20**
ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు నార్కెట్‌పల్లి మండలం తహసీల్దారు ఎల్ వెంకటేశ్వరరావుకు వినతిపత్రం సమర్పించారు. శుక్రవారం స్థానిక మండల రెవిన్యూ కార్యాలయంలో తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. మండలంలోని పలు ప్రజా సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన 6 గ్యారంటీలు, 420 హామీలను ఇప్పటికీ పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు పెన్షన్ల పెంపు, కళ్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం, రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం, మహిళలకు ..2500 ఆర్థిక సహాయం, విద్యార్థులకు ఉచిత ఎలక్ట్రిక్ స్కూటీలు వంటి కీలక హామీలు అమలుకు నోచుకోవడం లేదని తెలిపారు. ప్రజలు నమ్మకంతో ఇచ్చిన ఓట్లను



ప్రభుత్వం వమ్ము చేసిందని ఆరోపించారు. మండలంలోని రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతు భరోసా సమయానికి అందకపోవడంతో అప్పులపై ఆధారపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. అదేవిధంగా వృద్ధాప్య, వితంతు పెన్షన్లు అర్హులకు అందకపోవడం, దరఖాస్తు చేసుకున్న అనేక మంది వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు ఇప్పటికీ మంజూరు కాకపోవడం దురదృష్టకరమన్నారు.ఇక పలు గ్రామాల్లో పారిశుద్ధం, మౌలిక వసతులు, వీధి దీపాలు వంటి ప్రాథమిక సదుపాయాలు సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు తాడేపల్లి శ్రవణ్ కుమార్, మాజీ మండలాధ్యక్షుడు కొరివి శంకర్, ప్రధాన కార్యదర్శులు నోముల రాజు, బిల్లకంటి శ్రీకాంత్, వార్డు సభ్యులు వడ్డగోని రామలింగం, పాలకూర రమేష్, సీనియర్ సిటిజన్ ఇన్చార్జి నాయకులు పాల్వాయి భాస్కరరావు, రావుల తిరుమలేష్, పసునూరి సంపత్, పల్లెర్ల నాగరాజు, మంచి కంటి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్‌లో విద్యార్థులకు అన్యాయం

## : బీసీ విద్యార్థి సంఘం ఆగ్రహం



**నార్కెట్‌పల్లి, ప్రభాతవార్త మార్చి 20** రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి తగిన ప్రాధాన్యం ఇవ్వకుండా విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేశారని బీసీ విద్యార్థి సంఘం నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నార్కెట్‌పల్లి బీసీ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఈ అంశంపై తీవ్ర విమర్శలు చేశారు ఆ సంఘం నాయకులు.ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుమారు ..3.24 లక్షల కోట్ల బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం 8 శాతం అంటే ..26,674 కోట్లు మాత్రమే కేటాయించడం అన్యాయమన్నారు. రాజ్యాంగ సూచనల ప్రకారం కనీసం 20 శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా, ప్రభుత్వం నిర్లక్ష్యం చూపిందని విమర్శించారు. విద్యారంగానికి కేటాయించిన నిధుల్లో సుమారు ..24 వేల కోట్లు ఉద్యోగుల జీతాలకే వెళ్తున్నాయని, విద్యార్థుల కోసం ఉపయోగపడే కార్యక్రమాలకు తగిన నిధులు లేవని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లపై ఎలాంటి స్పష్టత లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. అదేవిధంగా ..4,000 నిరుద్యోగ భృతి, రెండు లక్షల ఉద్యోగాల భర్తీ వంటి హామీలు అమలు కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అభివృద్ధి పేరుతో భారీ ప్రాజెక్టులు, ఫ్లైఓవర్లు నిర్మించేందుకు నిధులు కేటాయిస్తున్న ప్రభుత్వం, విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు.ఇతర రాష్ట్రాలు విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయని, బీహార్ (19 ), మధ్యప్రదేశ్ (17 ), రాజస్థాన్ (16 ), కేరళ (14 ), తమిళనాడు (13.5 ) వంటి రాష్ట్రాలు మెరుగైన కేటాయింపులు చేస్తున్నాయని తెలిపారు. కానీ తెలంగాణలో విద్యార్థులను నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. సంక్షేమ హాస్టళ్లలో మెస్ చార్జీల పెంపు, యూనివర్సిటీల అభివృద్ధి, కొత్త విద్యాసంస్థల ఏర్పాటు వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యను వ్యాపారంగా మార్చకుండా ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలని సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించి, బడ్జెట్‌లో కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని కోరారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, నాగిళ్ల యాదయ్య, మేకల రాములు, లతీఫ్, కప్పల నరసింహ, పీట్ల దుర్గయ్య, మొయినుద్దీన్, బాలు, రుద్రారం యాదయ్య, మత్స్యగిరి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యపై సర్పంచ్ తక్షణ స్పందన

**నార్కట్‌పల్లి, ప్రభాతవార్త మార్చి 20:**
ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధులు చురుకుగా వ్యవహరించాలనే దానికి నార్కట్‌పల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జేర్రి పోతుల భరత్ కుమార్ నిదర్శనంగా నిలిచారు. పట్టణంలోని 2వ వార్డు జాలు కాలువ రోడ్డులో మురుగు నీరు రోడ్డుపైకి రావడంతో స్థానిక ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.



విషయం తెలుసుకున్న సర్పంచ్ వెంటనే స్పందించి, జేసీబీ సహాయంతో మురుగునీటిని తొలగించి రాకపోకలను సులభతరం చేశారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు సభ్యుడు పగ్రెపాటి సైదులు, గ్రామ పంచాయతీ ఈఓ, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. సర్పంచ్ స్వయంగా అక్కడే ఉండి సమస్యను పరిష్కరించడం పట్ల 2వ వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, తక్షణ చర్యలకు అభినందనలు తెలిపారు. ప్రజా సమస్యలపై ఇలాంటి స్పందన అవసరమని స్థానికులు అభిప్రాయపడ్డారు.




# పశువులకు గాలికుంటు టీకాలు తప్పనిసరి

## - సర్పంచ్ బత్తుల లక్ష్మీప్రసన్న నర్సింహ గౌడ్



**చిట్యాల రూరల్, మార్చి 20, ప్రభాతవార్త :** పశువులను సీజనల్ వ్యాధుల నుంచి కాపాడేందుకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని సర్పంచ్ బత్తుల లక్ష్మీప్రసన్న నర్సింహ గౌడ్ సూచించారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో శుక్రవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత టీకాల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పశువులకు వచ్చే ప్రాణాంతక వ్యాధులను నివారించడంలో ఈ టీకాలు కీలకమన్నారు. పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆకుల కృష్ణ, పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్, రైతు బండ యాదయ్య పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వేముల వీరేశంకు కట్టంగూర్ నేతల ఘన సన్మానం

**కట్టంగూర్, మార్చి 20, ప్రభాతవార్త,**



నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంకి మంత్రి హోదాగల ప్రభుత్వ విప్ బాధ్యతలు దక్కిన సందర్భంగా కట్టంగూర్ మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు వేముల వీరేశంకి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్ లు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే వీరేశం చూపుతున్న కృషి, నాయకత్వ లక్షణాలు ఈ స్థాయికి తీసుకు వచ్చాయని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజా సేవలో ఆయన మరింత రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత, మాజీ రెఫరెండం సర్పంచ్ గద్దపాటి దానయ్య, మాజీ పిఏసిఎస్ చైర్మన్ నూక సైదులు, పందెనపల్లి, పరడ, మునుకుంట్ల సర్పంచులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కొలిపాక సురేందర్ గౌడ్, గుల్లి నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, బుచ్చాల వెంకన్నగౌడ్, మర్రి రాజరత్నం, రెడ్డిపల్లి వీరస్వామి, సోమగాని రామకృష్ణగౌడ్, ఉప సర్పంచ్ గుండు రాంబాబుగౌడ్, వార్డు సభ్యులు ఐతగోని సైదులుగౌడ్, కానుగు శ్రీను, ముశం లావణ్య ఉమేష్, మైనం ఉమా అంబేద్కర్, యర్కల శశిధర్ గౌడ్, బొమ్మగాని మహేష్ గౌడ్, ఐతగోని సైదమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐతగోని మల్లికార్జున్ గౌడ్, మేడి విజయ్ కుమార్, కోలా భోలేషావలీ బాబా తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయులను ఉసూరుమనిపించిన బడ్జెట్

## విద్యా రంగానికి దశ దిశ చూపు లేని తెలంగాణ బడ్జెట్

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం





**నల్గొండ టౌన్ మార్చి 20, ప్రభాత వార్త:** విద్యా రంగానికి దశ దిశ చూపలేని తెలంగాణ బడ్జెట్ నిధులు విద్యా రంగానికి సరిపోవని తెలంగాణలో విద్యా రంగం విస్మరించ బడుతుందని అనుకునేలా ఉందని ఉద్యోగ, ఉపాధ్యాయులు భావిస్తున్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎంతో కాలంగా ఎదురు చూస్తు న్నపెండింగ్ బిల్లులు, పిఆర్సీ ప్రస్తావన లేకపోవడం దారుణమని, ఉద్యోగుల ఆరోగ్య పథకం క్రింద ఉచిత వైద్యం స్వాగతించాల్సి న అంశమే అయినా నిర్ధిష్ట నిధులు సరిపోవని, ఉచిత పథకాలకు ఇచ్చిన ప్రాధాన్యతతో పోలిస్తే విద్యారంగానికి సరైన కేటాయింపులు లేవని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బత్తిని భాస్కర్ గౌడ్, రేణిగుంట్ల రాజశేఖర్ విమర్శించారు. వారు మాట్లాడుతూ.. 2026 27 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన రూ. 3,24,234 కోట్ల బడ్జెట్ లో విద్య, మానవ వనరులకు కేటాయించింది కేవలం రూ. 26,674 కోట్లు మాత్రమని, ఇది మొత్తం బడ్జెట్లో 8.2 మాత్రమేనని, అన్ని పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదల గురించి, మధ్యాహ్న భోజనం నాణ్యత పెంపు గురించి, అదనపు నిధుల కేటాయింపు గురించి ఎటువంటి ప్రస్తావన చేయలేదన్నారు. గత సంవత్సరం విద్యా రంగానికి 7.58 శాతం కేటాయించగా ఈ సంవత్సరం 8.22 శాతం కేటాయించారు. విద్యార్థులకు ఉదయం అల్పాహారం, ఇంటర్ వరకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన మంచిదే అయినా గత సంవత్సరం కంటే రూ 3,566 కోట్లు అదనంగా పెంచి కేటాయించిందన్నారు. ఈ పెంచిన మొత్తం బ్రేక్ ఫాస్ట్, ఇంటర్ వరకు మధ్యాహ్న భోజన పథకం విస్తరణ, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు వీటన్నిటి కోసం సరిపోకపోవచ్చుని అన్నారు. అన్ని పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదల గురించి, మధ్యాహ్న భోజనం నాణ్యత పెంపు గురించి అదనపు నిధుల కేటాయింపు ప్రస్తావన పట్టించుకోలేదని, విద్యకు 15 కేటాయిస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్న హామీ వరుసగా 3వ బడ్జెట్లో కూడా నెరవేరలేదన్నారు. అసలు పిఆర్సి, డిఏ పెండింగ్ బిల్స్ పై శ్రద్ధ లేకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం నియమించిన విద్యా కమిషన్ సూచన చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ను సమీక్షించి కనీసం 18 కేటాయించాలని టిపియుయస్ డిమాండ్ చేస్తుంద న్నారు. ఉద్యోగుల ఆరోగ్య పథకానికి రూ 1056 కోట్లు కేటాయింపును స్వాగతిస్తున్నామని, అవి దారి మళ్లకుండా చూడాలని, ఉద్యోగుల ఆరోగ్య పథకానికి అయ్యే ఖర్చు మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే భరించి ఉద్యోగులకు, పెన్షనర్లకు వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు డిజిటల్ హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్యం అందించాలని కోరారు. తెలంగాణ పీఆర్సీ అమలు గురించి గానీ, అదనపు నిధుల కేటాయింపు గురించి గానీ పెండింగ్ బిల్స్, డిఏ లు నిర్లక్ష్యం చేయడం సరైనది కాదని, ఇప్పటికే పిఆర్సీ అమలు 33 నెలలు ఆలస్యమైంది. ఆరు నెలల్లో మంచి పిఆర్సీ అమలు చేస్తామని మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోవడం దారుణమన్నారు.

# మృతుని కుటుంబానికి లక్ష రూపాయల చెక్కు అందజేత

మోత్కూరు, మార్చి 20 ప్రభాతవార్త:



గుండాల మండలం వస్తా కొండూరు ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీ ఉపాధ్యాయుడిగా పనిచేసిన కూరెల్ల ఎల్లయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి శుక్రవారం మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని మృతుని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పీఆర్టీయూటీఎస్ సంక్షేమ నిధి నుండి రాష్ట్ర సంఘం తరఫున ఎల్లయ్య కుటుంబానికి లక్ష రూపాయల చెక్కును ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్, రాష్ట్ర ఆడిట్ కమిటీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు కుంట్ల అమరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గడసంతల మధుసూదన్, పీఆర్టీయూ మాసపత్రిక రాష్ట్ర ఉప సంపాదకులు ధర్మారం వెంకటయ్య, జిల్లా క్రీడల చైర్మన్ బూడిద శ్రీనివాస్, మండల అధ్యక్షుడు జంపాల రాజు, ప్రధాన కార్యదర్శి గొడుగు బాలరాజు, మండల కార్యదర్శి కూరెల్ల రవి, జిల్లా ఉపాధ్యక్షుడు మందుల కృష్ణయ్య, మోత్కూరు అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర్లు, అడ్డగూడూర్ నాయకులు రవీందర్, యాకస్వామి, తుర్కపల్లి అధ్యక్షుడు బాషెట్టి విష్ణు, గుండాల ఎంఈఓ అగ్గిరాములు, నరేష్, సుధాకర్, యాదగిరి, ఆవుల వెంకన్న, సైదులు, రాంప్రసాద్, సైదాచారి, మోత్కూరు మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్, ఎస్సీ ఎస్టీ కమిటీ విజిలెన్స్ సభ్యుడు దాసరి తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల ఆహార వ్యవహారంపై విచారణ చేపట్టిన అధికారులు



**మోత్కూర్, మార్చి 20 ప్రభాతవార్త:** మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఉడికి ఉడకని ఆహారం విద్యార్థులకు వడ్డించిన ఘటన గురువారం చోటుచేసుకోగా, ఈ విషయం శుక్రవారం పలు పత్రికల ద్వారా వెలుగులోకి రావడంతో జిల్లా అధికారులు వెంటనే స్పందించారు. ఈ సంఘటనపై సోషల్ వెల్ఫేర్ కళాశాల స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో బాలాజీని విచారణ చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. ఆదేశాల మేరకు శుక్రవారం కళాశాలను సందర్శించిన ఎంపీడీవో, విద్యార్థులకు వండి వడ్డిస్తున్న బియ్యం నాణ్యత, వంట విధానాన్ని పరిశీలించారు. నిన్న జరిగిన సంఘటనపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. వంట సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఇదే విషయంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వెంకటస్వామిని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు జిల్లా కేంద్రానికి పిలిపించి వివరణ కోరినట్లు సమాచారం. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన హెచ్చరించినట్లు తెలిసింది. కళాశాలకు సరఫరా అవుతున్న బియ్యం అవసరమైతే మార్చి, స్టీమ్ రైస్ తీసుకోవాలని జిల్లా అధికారులు సూచించినట్లు ఇంచార్జ్ ప్రిన్సిపల్ వెంకటస్వామి తెలిపారు. ఎంపీడీవో బాలాజీ వెంట ఉపాధ్యాయులు ఉన్నారు.

# రంజాన్ ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీవో కృష్ణారెడ్డి

భువనగిరి రూరల్ మార్చి 20 ప్రభాతవార్త



భువనగిరి పట్టణ కేంద్రంలో ఈద్ ఉల్ ఫితర్ రంజాన్ పండుగ సందర్భంగా మున్సిపల్ ఆధ్వర్యంలో ఈద్గా లో నిర్వహిస్తున్న ఏర్పాట్లను శుక్రవారం ఆర్డీఓ కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలు పవిత్రంగా భావించే రంజాన్ పండగకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జగన్, మున్సిపాలిటీ కమిషనర్ రామలింగం, చైర్మన్ తాంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.




# మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు భూమి పూజ

పెద్ద అడిశర్లపల్లి, 20 మార్చి ప్రభాతవార్త:



మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే మహనీయుల విగ్రహాల ప్రతిష్టాపన కోసం శుక్రవారం నాడు గుడిపల్లి మండలకేంద్రంలో విగ్రహాల నిర్మాణ కమిటి ఆధ్వర్యంలో భూమిపూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, విగ్రహాల దాతలు మాజీ సర్పంచ్ శీలం శేఖర్ రెడ్డి, ఇటికాల జగన్ మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటి డైరక్టర్ భూతం సైదులు, ఎంపిఓ వద్య నవీన్, ఉప సర్పంచ్ అర్వపల్లి శ్రీనయ్య, సముద్రాల పరమేశ, మాజీ సర్పంచ్ మోపూరి ఆంజనేయులు, మాజీ ఎంపిటిసీ చిలుకూరి భద్రయ్య, ప్రధానో పాధ్యాయులు చాట్ల వెంకటయ్య, మల్లిఖార్జున్, గ్రామ పెద్దలు నారెడ్డి రవీందర్ రెడ్డి, గోలి రవి, గోలి శ్యామ్, గోలి రవి, గడ్డం కృష్ణారెడ్డి, నిమ్మల నర్సింహా, కమిటి సభ్యులు యర్ర వెంకటేశ్వర్లు, యర్ర శ్రీనయ్య, భూతం సైదులు, కొమ్ము గిరిబాబు, యర్ర విజయ్ కుమార్, భూతం శ్రీను, గోసంగి స్వామి, మదార్ శివ, పాల్వాయి లింగయ్య, యర్ర కొండలు, గడ్డం లక్ష్మారెడ్డి, ఇంజం రమేష్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గడాల విష్ణు, గోలి ఈశ్వర్, మోపూరి కుమార్, గోలి రాంబాబు, బూరుగు శ్రీను, ఓర్సు బొర్రయ్య, నేలపట్ల నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలోనే వినియోగదారులకు గ్యాస్ సిలిండర్ డెలివరీ చేయాలి

మోత్కూర్ రూరల్ మార్చి 20 ప్రభాతవార్త



బుకింగ్ సీరియల్ ప్రకారం వినియోగదారులకు మోత్కూర్ మండల పరిధిలోని గ్రామాలలోనే భారత్ గ్యాస్ సిలిండర్ డెలివరీ చెయ్యాలని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మోత్కూర్ లో విలేకరులతో మాట్లాడుతూ... గ్యాస్ కొరతలేదని నిబంధనల మేరకు గ్యాస్ బుక్కింగ్ చేసిన అందరికి అందు బాటులో ఉంటుందని ప్రభుత్వం పేర్కొంటున్నప్పటికీ, మండలంలోని గ్రామాలలో వారానికి ఒక్కసారి గ్యాస్ డెలివరీ బండి రావలసి ఉండగా దాదాపు రెండు మూడు వారాలుగా గ్రామాలలో గ్యాస్ డెలివరీ బండి రాకపోడంతో గ్రామాలలోని చాలామంది మోత్కూర్ కార్యాలయం ముందు గ్యాస్ కోసం క్యూ కడుతున్నారని, గ్రామాలలోని వృద్దులు వికలాంగులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రోజురోజుకు పెరుగుతున్న ధరలకు సతమత మోతున్న సామాన్య ప్రజలపై కేంద్ర ప్రభుత్వం గృహఅవసరాల గ్యాస్ సిలిండర్ పై 60 రూ లు పెంచి నట్టింట మంట పెట్టిందని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా 500 రూ లకు ఒక్క సిలిండర్ అమలు చేస్తామని ప్రకటించిందని, పథకం లక్ష్యం గొప్పదైనప్పటికీ అమలులో ప్రభుత్వం నిరుగార్చిందని అన్నారు. కొరత లేదంటూనే ప్రజలను ఇబ్బందులకు గురించేయడం సరికాదని, గృహ అవసరాల కోసం బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు ఇబ్బందులు కలుగకుండా గ్రామాలలోనే గ్యాస్ సిలిండర్లు డెలివరీ చెయ్యాలని గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులను కోరారు.

# హామీలు అమలు చేయాలని కలెక్టరేట్ ముందు బిజెపి ధర్నా

**భువనగిరి రూరల్ మార్చి 20 ప్రభాతవార్త**

హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు...... గొంగిడి మనోహర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లాలోని సమస్యలపై ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గొంగిడి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల హామీతో అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ పథకాలు అమలు చేయడంలో విఫలం చెంది కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఇచ్చిన హామీలలో భాగంగా డబుల్ బెడ్ రూములు, నిరుద్యోగ భృతి, చేయూత వితంతు,వృద్ధాప్య, వికలాంగుల పింఛన్,,రైతు భరోసా, యువతకు జాబ్ క్యాలెండరు, మహిళలకు 2వేల 5 వందలు,దళితులకు మూడు ఎకరాల భూమి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తూ ఉంటే భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఊరుకోరని ప్రజలకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర పప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు



జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి, పట్నం శ్రీనివాస్, వేముల నరేష్,గూడూరు నరోత్తం రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శిలు కొప్పుల యాదిరెడ్డి, చంద మహేందర్ గుప్తా, కాదూరి అచ్చయ్య, జిల్లా కోశాధికారి సోమ నర్సయ్య, జిల్లా కార్యదర్శులు తడిసిన మల్లారెడ్డి, కామిటికారి కృష్ణ, లక్ష్మీనారాయణ, మేడి కోటేష్ జిల్లా వివిధ మోర్చా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్రెడ్డి, పట్నం కపిల్, కస్తూరి మాధురి, జిల్లా మీడియా కన్వీనర్, ఏలె చంద్రశేఖర్ పాదారాజు ఉమా శంకర్ రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుత భాస్కర్, కారుపాటి రాజు,బండారు లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన గ్రామ సర్పంచ్ ధనలక్ష్మీ

**ఆత్మకూరు ఎం మార్చి 19 ప్రభాతవార్త.**



ఆత్మకూరు ఎం మండల కేంద్రం లో పవిత్రమైన రంజాన్ మాసాని పురస్కరించుకొని ఉపవాసం ఉన్న ముస్లిం సోదరి సోదరులకు గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మాజీ సర్పంచ్ ప్రతి కంఠం పూర్ణచందర్ రాజు ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్ నాయకులు కోరభిక్షపతి నాతి రాజు గౌడ్ ,ఎండి అజీముద్దీన్ రంగ సత్యనారాయణ గౌడ్ వార్డు మెంబర్లు లోడిసోములు గౌడ్, బొబ్బలి ఇంద్రారెడ్డి, బబ్బురి శివలింగం లోని శంకర్ గౌడ్ ఎలిమినేటి ఎలేందర్, పైల్ల ప్రశాంత్ మాద సత్తయ్య గౌడ్ , లోడిమధు గౌడ్, కదిర నవీను బీసు శ్రీహరి గౌడ్ షానూర్, కాజా ,హైమాద్, తదితరులు ముస్లిం సోదరులు విందులో పాల్గొన్నారు.

## గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే లక్ష్యం

**బీబీనగర్, మార్చి 20 ప్రభాతవార్త:**



గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే తమ లక్ష్యం అని సర్పంచ్ నవ్య శృతి అరవింద్ అన్నారు. మండలంలోని రహీంఖాన్ గూడెం గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను శుక్రవారం ప్రారంభించారు. సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతులు కల్పించడంతోపాటు విద్యా వైద్య, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలోని పాలకవర్గంతో పాటు నాయకుల సహాయ సహకారాలతో గ్రామాన్ని అభివృద్ధిపరిచేందుకు ముక్తకంఠంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు మంచాల రవికుమార్, ఉప సర్పంచ్ మంచాల ప్రభాకర్, వార్డు సభ్యులు మంచాల కుమార్, ఎలిమినేటి శంకర్ రెడ్డి, కడమంచి నిర్మల నరసింహ, మంచాల రేణుక రమేష్ మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శిశు మరణాలపై సమీక్ష సమావేశం

**మోత్కూర్, మార్చి 20 ప్రభాతవార్త:**



మోత్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల శిశు మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డిస్ట్రిక్ట్ ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ డాక్టర్ రామకృష్ణ హాజరై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారుల మరణాలను నివారించేందుకు సమగ్ర చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా పిల్లలకు వయస్సుకు అనుగుణంగా టీకాలు సమయానికి వేయించడం అత్యంత కీలకమని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు సకాలంలో అవసరమైన అన్ని వైద్య పరీక్షలు చేయించడం, తగిన పోషకాహారం అందేలా చూడడం పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య సేవల బలోపేతం ద్వారానే శిశు మరణాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్, గుండాల, ఆత్మకూరు, వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను శంకుస్థాపన చేసిన మాజీ జెడ్పిటిసి నరేందర్ గుప్తా.

**ఆత్మకూరు ఎం మార్చి 20 ప్రభాతవార్త.**



ఆత్మకూర్ ఎం మండలంలో పల్లెర్ల గ్రామంలో ఐదు లక్షల సిసి రోడ్డు పనులను మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేంద్ర గుప్తా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ గ్రామపంచాయతీలో భాగంగా ప్రతి గల్లీకి గతంలో సర్పంచ్ గా ఉన్నప్పుడు సిసి రోడ్లు వాటర్ ట్యాంకులు డ్రైనేజీ నిర్మించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తండా మంజుల నరసింహ గౌడ్, యూత్ నాయకులు తండా గోపి గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వస్తువుపలఎల్లయ్య ,వార్డు మెంబర్లు మణికాంత్ ,పొడుగు భార్గవి సంఘపాక రజిత , కచ్చిర వేణి మమత ,సంఘ లావణ్య ,సుశీల తదితరులు పాల్గొన్నారు




## వడ్డెర సంఘం అధ్యక్షుడిగా బోదాసు సత్యనారాయణ

**రామన్నపేట, మార్చి 20 ప్రభాతవార్త**



ఇంద్రపాలనగరం గ్రామ వడ్డెర సంఘం నూతన అధ్యక్షులుగా బోదాసు సత్యనారాయణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం నూతన కమిటీని ఎక్కువగా గౌరవ అధ్యక్షులుగా బోదాసు లక్ష్మీనారాయణ, బోదాసు పెద్దఎల్లయ్య, వరికుప్పల మల్లేష్ లను ఎన్నుకోగా ఉపాధ్యక్షులుగా పండుగ శ్రీనివాస్, వరికుప్పల నగేష్, ప్రధాన కార్యదర్శిగా పల్లపు అశోక్, కోశాధికారిగా వరికుప్పల స్వామి, ప్రచార కార్యదర్శులుగా బోదాసు వెంకటేష్, వరికుప్పల రాజమల్లు, కార్యవర్గ సభ్యులుగా పల్లపు శ్రీనివాస్, కొంచెం శ్రీను, పల్లపు మల్లేష్, బోదాసు మహేష్, బోదాసు చిన్న నరసింహ, వరికుప్పల బాబులను ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికైన నూతన కమిటీని స్థానిక సర్పంచ్ గర్దాసు విక్రమ్ ఘనంగా సన్మానించారు.

## ప్రభుత్వ విప్ వేముల వీరేశంను కలిసిన నాయకులు

**రామన్నపేట, మార్చి 20 ప్రభాతవార్త**



తెలంగాణ శాసనసభ ప్రభుత్వ విప్ గా ఎన్నికైన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశను శుక్రవారం నూతనంగా డి.సి సి కార్యదర్శిగా నియమితులయిన అబ్రహం కుమార్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ జమీరుద్దీన్ నాయకులు బొడ్డు సురేందర్రావు జిల్లా వెంకటేశ్వర్లు కలుసుకొని శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన సుధీర్ బాబు

**రామన్నపేట, మార్చి 20 ప్రభాతవార్త**

మండలంలో ని జనంపల్లి గ్రామపంచాయతీ సిబ్బంది అయిన గట్టు ఎల్లయ్య అనారోగ్య కారణాలతో మృతి చెందాడు. ఎంపిటిసి వేమవరం సుధీర్ బాబు శుక్రవారం ఎల్లయ్య మృతదేహానికి పూలమాలలు నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి వేల రూపాయలను ఆర్థిక సహాయం అందించారు. బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షులు పోచబోయిన మల్లేశం, మాజీ సర్పంచ్ రేఖ యాదయ్య, కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు నక్క నరేందర్, ఉప సర్పంచ్ చొప్పరి నరసింహ,వార్డు సభ్యులు నల్ల సైదులు తదితరులు పాల్గొన్నారు



# పిల్లల్లో మొబైల్ వాడకం తగ్గించాలి

## లిటిల్ ఫ్లవర్ స్కూల్ లో లీవ్ మొబైల్..లివ్ నోబైల్

### ప్రిన్సిపాల్ జయరాజన్

**మిర్యాలగూడ,మార్చి 20 ప్రభాతవార్త** మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డులోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ లో శుక్రవారం లీవ్ మొబైల్, లివ్ నోబైల్ అనే ఒక వినూత్నమైన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుతం పిల్లల్లో మొబైల్ వాడకం ఎక్కువగా ఉండటం వలన, వీడియో గేమ్స్ చూడటంతో చదువు పట్ల శ్రద్ధ తగ్గి, ఇతర విషయాల పట్ల ఆసక్తి పెంచుకుంటున్న తరుణంలో పిల్లల్లో మొబైల్ వాడకం తగ్గించి, వాళ్ళను చదువు వైపు మళ్ళించే ఉద్దేశ్యం తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ కె కె జయరాజన్ తెలిపారు. నర్సరీ నుండి 9వ తరగతి పిల్లలకు మొబైల్ చూడకుండా ఉండే వారిని గుర్తించి, తల్లి దండ్రుల సహకారం తో వారికి మార్కులు ఇచ్చి, ఎవరైతే మొబైల్ ను ఎక్కువగా చూడటం లేదో వారికి ఈ రోజు స్కూలులో నోబైల్ బ్యాడ్జెస్ ను బహుకరించారు. జిల్లాలోనే లిటిల్ ఫ్లవర్ స్కూల్లో ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రశంసనీయమని



పలువురు పేర్కొన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థిని ప్రస్తుతం ఈ. పి. ఎఫ్. ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న కుమారి అలుగుబెల్లి అనూషా రెడ్డి హాజరైనారు. మిర్యాలగూడ మండల విద్యాధికారి .ధర్మా నాయక్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం పాఠ్యాంశంలో భాగంగా నిర్వహించడం దాని ద్వారా పిల్లల్లో మొబైల్ పట్ల ఆసక్తిని తగ్గించి, చదువు, భవిష్యత్తు పట్ల మంచి అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పాఠశాల డైరెక్టర్ జిన్సీ జయరాజన్, హెడ్ మాస్టర్ సుజయ్ కుమార్, ఇంచార్జ్ లు రాధికా, ప్రసాద్ ఇంగ్లీష్ టీచర్ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు నడక

## రోబోటిక్ టెక్నాలజీతో అధునాతన వైద్యం

### యశోద సొంతం : డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి



**మిర్యాలగూడ, మార్చి 20 ప్రభాతవార్త** రోడ్డు ప్రమాదంలో కాళ్లు నుజ్జయి...ఇక జీవితంలో నడవలేమనుకున్న ఇద్దరు బాధితులకు యశోద ఆసుపత్రి వైద్యులు అధునాతన శస్త్ర చికిత్సతో నడకను ప్రసాదించారు. శుక్రవారం పట్టణం లోని స్వాగత్ గ్రాండ్ హోటల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో యశోద ఆసుపత్రి డాక్టర్ బాదం కిరణ్ కుమార్ రెడ్డి తో కలిసి బాధితులు ఆడావత్ బిక్య, కొనకళ్ళ లక్ష్మారెడ్డిలు వైద్య సేవల వివరాలు తెలిపారు. రోడ్డు ప్రమాదంలో కాళ్ళు నుజ్జు నుజ్జు కాగా యశోద ఆసుపత్రికి చికిత్స కోసం వెళ్లగా ప్రమాదతీవ్రత గుర్తించిన డాక్టర్లు వ్యాక్యూమ్ అసిస్టెంట్ క్లోజర్ ( వి ఏ సి ) విధానంలో రోబోటిక్ సర్జరీ చేసి తమకు నడక వచ్చేలా చేశారని, తమకు నడక ప్రసాదించిన వైద్యులకు జీవితాంతం రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రమాదం జరిగిన (గోల్డెన్ అవర్స్) 6 గంటలలోపు క్షతగాత్రున్ని ఆసుపత్రికి తీసుకు రాగలిగితే అధునాతన వైద్యంతో మెరుగైన ఫలితాలు రాబట్టవచ్చని అన్నారు. ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయని, రోబోటిక్, ఎండోస్కోపిక్ పద్ధతులతో అత్యంత ఖచ్చితత్వమైన వైద్య సేవలు అందించవచ్చన్నారు. తద్వారా రోగులు త్వరగా కోలుకోవడం తో పాటు దీర్ఘకాలిక ఫలితాలను పొందవచ్చన్నారు. మినిమల్లీ ఇన్వేసిస్ విధానంతో వృద్ధులు ఇతర అనారోగ్య సమస్యలు ఉన్న రోగులకు కూడా సురక్షితంగా చికిత్స అందుబాటులో ఉందన్నారు. సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ లో అధునాతన లింబ్ సాల్వేజ్, రీ కన్స్ట్రక్షన్ పద్ధతి అందుబాటులో ఉందని, ఈ విధానంలో ఇష్టమైన అవయవాల పునర్నిర్మాణ ప్రక్రియను సులభతరంగా నిర్వహించవచ్చునన్నారు. ఈ ప్రాంత ప్రజల సౌకర్యం కోసం ప్రతి నెల ఒకటి, మూడో శుక్రవారం డాక్టర్ రాజు హాస్పిటల్లో తాను అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ పరమేష్, అసిస్టెంట్ మేనేజర్ రాంప్రకాష్ తదితరులు ఉన్నారు.

# ఒలంపియాడ్‌లో కాకతీయ విద్యార్థులకు ర్యాంకులు



**మిర్యాలగూడ, మార్చి 20 ప్రభాతవార్త**

నేడు ప్రకటించిన శ్రీనివాస రామానుజన్ మ్యాథ్స్ అండ్ సైన్స్ ఒలంపియాడ్ ఫలితాలలో రాష్ట్ర జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి స్టేట్ జిల్లా ర్యాంకులను కాకతీయ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు సాధించి మరోసారి సత్తా చాటారు. పి నితీష్, బి దక్షిత్, చీదళ్ళ నిక్షిత్, ఎం శ్రీరామ్, సిహెచ్ సుశాంత్, వి అక్షర, కాన్సోలేషన్స్ పొందిన విద్యార్థులు ఎం రిషికేష్, వై. వేదిక్ రెడ్డి, సిహెచ్. శ్రీవాణి, బి. నికిత్, ఎల్. ఇషాంత్, ఎం. శ్రీరామ్, ఎన్. సాయి రోహిత్ రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి ర్యాంకులు, కన్సోలేషన్ బహుమతులు పొందిన విద్యార్థులందరినీ పాఠశాల డైరెక్టర్ చీదళ్ళ వెంకట్ అభినందించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గుండా హరి నారాయణ, ప్రిన్సిపాల్ సతీష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల్లో పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఆదేశాలు

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ .భాస్కర్ రావు

**యాదాద్రి భువనగిరి, బ్యూరో ప్రభాతవార్త:** మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించారు. శుక్రవారం తన కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పలు కీలక అంశాలపై దృష్టి సారించారు. జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షిస్తూ, పారిశుద్ధం, వ్యర్థాల నిర్వహణ, ఆస్తి పన్ను వసూళ్లు, దుకాణాల అద్దెల సేకరణ, జననం-మరణ నమోదు, వేసవి నీటి సరఫరా, మురుగు కాలువల శుభ్రత, వీధి కుక్కల నియంత్రణ, పార్కుల పచ్చదనం, వీధి దీపాల నిర్వహణ, మార్కెట్ పనుల స్థితిగతులు వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. పారిశుద్ధంపై ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేసిన ఆయన, ప్రతి వీధి శుభ్రంగా ఉండేలా క్రమబద్ధమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చెత్త సేకరణ, పారవేతలో సమర్థవంతమైన విధానాలు అమలు చేయాలని సూచించారు. ఇంటి పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం ఉండకూడదని, వంద శాతం వసూళ్ల లక్ష్యాన్ని నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని కమిషనర్లకు దిశానిర్దేశం చేశారు. మున్సిపల్ సేవలను మరింత సమర్థవంతంగా అందిస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని పేర్కొన్నారు. అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.






# రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించుకోవాలి

### ఎమ్మెల్యే బిఎల్ఆర్.



**మిర్యాలగూడ, మార్చి 20. ప్రభాతవార్త:.** పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని ఈనెల 21న నిర్వహించుకునే రంజాన్, సంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్) అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ప్రభుత్వం ముస్లిం సోదరులకు అందించే రంజాన్ తోఫా కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరమత సహనాన్ని ప్రదర్శిస్తూ ముస్లిం సోదరులందరూ సోదర భావంతో నెల రోజులుగా పాటించిన ఉపవాస దీక్షలు సందర్భంగా నిర్వహించుకునే రంజాన్ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, కౌన్సిలర్లు జావిద్, సలీం, హామీదుద్దీన్, కాంగ్రెస్ నాయకులు అయూబ్, అబ్దుల్లా, ఇమ్రాన్, ఆజహార్, మైనార్టీ నాయకులు మతపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో మైనారిటీలకు పెద్ద పీట



**మాడుగులపల్లి, మార్చి 20 ప్రభాత వార్త** కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజా పాలనలో, ముస్లిం, మైనారీటిలకు పెద్ద పీట వేసిందని, ప్రభుత్వం తరపున జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారం తో, మండలం లోని ఇందుగుల గ్రామ మైనారిటీ లకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కళ్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో, ముస్లిం మత పెద్దలు షేక్ మహబూబ్ అలీ, షేక్ పాష, లతో కలసి రంజాన్ తొఫాతో పాటు, ఇమామ్ లకు పది వేల రూపాయల నగదు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని అందచేశారు. కార్యక్రమం వారి వెంట, షేక్ ఉస్మాన్, దస్తగిరి, బాల్నే ఇంద్రా రెడ్డి, గుడిపాటి శ్రీనివాస్, పందిరి చేతన్, మహిళా నాయకులు అరుణమ్మ, శాంతమ్మ, తదితరులున్నారు.

# మంచినీటి సమస్య పరిష్కారమే లక్ష్యం

## ఈదులూరు సర్పంచి విప్పలపల్లి అనితా శ్రీనివాస్

**కట్టంగూర్, మార్చి 20, ప్రభాతవార్త,** రానున్న వేసవి నేపథ్యంలో ఈదులూరు గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని మండలంలోని ఈదులూరు సర్పంచి విప్పలపల్లి అనితా శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం గ్రామంలోని వాటర్ ప్లాంట్ దగ్గర అధునాతన సౌకర్యాలతో ప్రజలకు 24 గంటలు త్రాగునీరు అందించాలనే ఉద్దేశంతో కార్డు సిస్టం ప్రారంభోత్సవాన్ని సర్పంచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి తవిడబోయిన భవానినర్సింహ, గ్రామ ఉప సర్పంచ్ చింత నాగార్జున, వార్డ్ సభ్యులు పొన్న రమేష్, శ్యామల తుకారం, దండంపల్లి శ్రీను, నలమాద సైదులు, మురారి సైదమ్మ, చింత మంజుల, నామ ప్రశాంత్, తూర్పాటి లక్ష్మి, సూరారం అనిత, బీసం మహేష్, దేవి రెడ్డి పద్మ పాల్గొన్నారు.

# 5ఎకరాల పంటపై గడ్డి మందు స్ప్రే చేసిన వ్యక్తులు

**దాచారంలో మహిళా రైతు ఆవేదన ....**

**5 లక్షల ఆస్తి నష్టం...**

**పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు**





**నేరేడుచర్ల మార్చి20 ప్రభాతవార్త** నేరేడుచర్ల మండలం దాచారం గ్రామంలో 5.14 ఎకరాల భూమిలోని వరి పంటపై గడ్డి మందు కొట్టడంతో ఎండి పోయిందని, తద్వారా తనకు రూ.5లక్షలు ఆస్తి నష్టం వాటిల్లిందని దాచారం గ్రామానికి చెందిన మహిళా రైతు పేర్వాల శ్రీదేవి తెలిపారు. శ్రీదేవి శుక్రవారం విలేకరులకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 2008 లో తాను పొలం కొనుగోలు చేశానని అప్పటి నుంచి తాను భూమి సాగు చేసుకుంటుండగా, 2018 లో ధరణిలో తనకు కొత్త పాసుపుస్తకం రాలేదని తెలిపారు. తనకు తెలియకుండా పట్టా మార్పు జరగడంతో తనకు అనుమానం వచ్చి కోర్టులో పిటీషన్ దాఖలు చేసినట్లు తెలిపింది. తనకు అనుకూలంగా 2025లో తీర్పు రావడంతో వరిసాగు చేసుకుం టున్నానని తెలిపింది. ఇదే తీర్పు ఆధారంగా తనకు కొత్త పాసు పుస్తకం వచ్చిందని తెలిపింది. నాకు వ్యతిరేకంగా ఉన్న కోట్ల సునిత, కోట్ల వెంకటరెడ్డి తో పాటు మరికొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఈనెల 16న తన వరి పొలానికి గడ్డి మందు కొట్టారని తెలిపారు. గత నాలుగు రోజుల నుంచి పొలం పూర్తిగా ఎండిపోవడంతో అనుమానం వచ్చి వెంటనే అదే రోజున పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గురువారం రాత్రి పొలంలోని స్టార్టర్ ను కూడా గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకు పోయారని తెలిపారు. ఈ సంఘటనపై తగు విచారణ చేసి తనకు న్యాయం చేయాలని నేరేడుచర్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎస్ఐ రవీందర్ వివరణ.... ఈ విషయంపై స్థానిక ఎస్ఐ రవీందర్ ను వివరణ కోరగా శ్రీదేవి తన పొలానికి గడ్డి మందు కొట్టారని ఫిర్యాదు చేసిందని తెలిపారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని, ఈ విషయంపై స్థానిక తహసీల్దార్, వ్యవసాయాధికారులకు కూడా సమాచారం అందించినట్లు తెలిపారు. విచారణ చేసి బాధ్యులైన వారిని అరెస్టు చేయనున్నట్లు తెలిపారు.

# రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు మరోసారి అన్యాయం

**బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల**



**నేరేడుచర్ల మార్చి 26 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో బీసీలకు మరొకసారి తీరని అన్యాయం జరిగిందని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. గత శాసనసభ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి బడ్జెట్లో బీసీలకు 20 వేల కోట్లు కేటాయిస్తామని ఐదు సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల రూపాయలు బీసీల అభివృద్ధి ఖర్చు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వ హామీ ఇచ్చిందన్నారు. అంతేకాకుండా జ్యోతిరావు పూలే సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి బీసీల అభ్యర్థికి పాటుపడతామని హామీ ఇచ్చి ఉన్నారని, బీసీల అభివృద్ధి కొరకు 21 హామీలు ఇవ్వడం జరిగిందని అందులో ఏ ఒక్క హామీ కూడా అమలు కాకపోవడం దురదృష్టకరమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇది మూడవ వార్షిక బడ్జెట్ అని ఇప్పటికీ బీసీల కొరకు 60 వేల కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా కేవలం 5000 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని అది కూడా బతుకమ్మ చీరలు బీసీ విద్యార్థుల స్కాలర్షిప్ లకు మాత్రమే ఖర్చు చేశారని ఆరోపించారు. ఈ బడ్జెట్ లో బీసీలకు 50 వేల కోట్లు కేటాయించి నిధులు విడుదల చేసి పూర్తిగా బీసీల అభ్యున్నతికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. 2014లో రాష్ట్ర బడ్జెట్ ఒక లక్ష కోట్లుగా ఉండేదని 2026 నాటికి మూడు లక్షల ఇరవై నాలుగు వేల కోట్లకు పెరిగిందని అదే నిష్పత్తిలో బీసీల అభివృద్ధిపై ఖర్చు పెరగలేదని ఇది సాధారణ లోపం కాదని నిర్మాణాత్మకమైన అన్యాయమని సంఖ్యలు పెరిగినా న్యాయం జరగకపోతే అభివృద్ధికి అర్థం ఏముంటుందని కేటాయింపులు ఘనంగా ఉంటూ ఖర్చు మాత్రం శూన్యం గా ఉండడాన్ని ఆయన దుయ్యబట్టారు. బీసీలకు కేటాయించిన నిధులు 100 శాతం విడుదల చేయాలని జ్యోతిరావు పూలే సబ్ ప్లాన్ అమలు చేయాలని బీసీ కార్పొరేషన్ కనీసం 50 వేల కోట్లు కేటాయించాలని స్వయం ఉపాధి పథకాలను పునరుద్ధరించాలని కులవారి లబ్దిదారుల డేటా విడుదల చేయాలని జనాభా నిష్పత్తిలో బీసీలకు బడ్జెట్ వాటా ఇవ్వాలని బీసీలను కేవలం ఓటు బ్యాంకు గా ఉపయోగించడం ఇకనైనా ఆపాలని హితవు పలికారు.

# నూతన సబ్ స్టేషన్‌కు స్థల పరిశీలన

**గరిడేపల్లి, మార్చి 20, ప్రభాతవార్త :** మండలంలోని రాయని గూడెం గ్రామ శివారులో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని సూర్యాపేట ఎస్ ఈ శ్రీనివాస్ శుక్రవారం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలోని రాయినిగూడెం ముత్యాల నగర్, కల్మల్పల్లి, సర్వారం, కాచవారిగూడెం లింగగిరి గ్రామాల్లో తీవ్రంగా ఉన్న లో వోల్టేజ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో రాయిని గూడెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించినట్లు ఆయన తెలిపారు. సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తయితే పరిసర గ్రామాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి వచ్చి, రైతులు, గృహ వినియోగదారులకు ఊరట లభిస్తుందన్నారు. ఆయన వెంట సర్పంచ్ గుండు రామాంజిగౌడ్, ఏఈ గన్న సాయి కృష్ణ, పంచాయతీ సెక్రటరీ సునీత, ఏఎల్ఎం రాజు తదితరులు పాల్గొన్నారు.



# మైనారిటీల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**గరిడేపల్లి, మార్చి 20, ప్రభాతవార్త :** మైనారిటీల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ చాంద్ మియా అన్నారు. మండలం లోని కీతవారిగూడెం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా తోఫాలు చీరలు పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రంజాన్ పండుగ సందర్భంగా మీరు సోదరులకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం సమాజంలో ఐక్యతను పెంపొందించేందుకు దోహదం చేస్తుందని తెలిపారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ముస్లిం నాయకులు మస్తాన్, ఖాసిం, వార్డు సభ్యులు సఫియా మీరా, సైదా హుస్సేన్, మదర్ సాహెబ్, ముస్తఫా, నాగులు మీరా, సైదా తదితరులు పాల్గొన్నారు.



# హుజూర్ నగర్ వార్త

## గ్రీన్ వుడ్ పాఠశాలలో ముందస్తు రంజాన్ వేడుకలు

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 20, ప్రభాతవార్త**




పట్టణంలోని గ్రీన్ వుడ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు రంజాన్ వేడుకలను నిర్వహించా రు. ఈ సందర్భంగా చైర్మన్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం రంజాన్ మాసం యొక్క విశిష్టతను తెలియజేయడంతో పాటు ముస్లిం లు నెల రోజులు కఠినమైన ఉపవా సాలు ఉండి పండుగ ప్రత్యేక నమా జులు ఖురాన్ పఠిస్తారని తెలిపా రు. అలాగే ప్రతి ముస్లిం తాము సంపాదించిన సంపాదనలో కొంత మొత్తం ఈ మాసంలో జకాత్ రూపం లో దానం చేస్తారని, పేద ముస్లింలు కూడా పండుగ జరుపుకునేందుకు అవసరమైన విధంగా ధన, వస్త్ర,వస్తు రూపేణా సహాయం చేస్తారని విద్యార్థులకు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తుమ్మ లూర్దమ్మ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ తుమ్మా సరిత, ప్రిన్సిపల్ రాజారెడ్డి, డే స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణారావు, భూపాల్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం విద్యార్థి, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**నేరేడుచర్లమార్చి 20 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మండలం బూర్గులతండా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. మరి కొంత మంది విద్యార్థులు అధికారులుగా, రాజకీయాలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు నాయిని గోపి, ఉపాధ్యాయురాలు బుడిగె శైలజ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఈనెల 24న సామాజిక తనిఖీ ప్రజా వేదిక

**నేరేడుచర్ల మార్చి 20 ప్రభాతవార్త** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ప్రజా వేదిక (బహిరంగ సభ) ను ఈనెల 24 ఉదయం 10 గంటలకు నేరేడుచర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ఏపీవో శేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేరేడుచర్ల మండలంలో 1.4. 2024 నుండి 31.3.2025 వరకు ఉపాధి హామీ పథకం కింద జరిగిన పనులపై సామాజిక తనిఖీ బృందాలు ఈనెల 12 నుండి 20వ తేదీ వరకు నిర్వహించి తుది నివేదిక సమర్పించుటకు ప్రజా వేదిక ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు అధికారులు కూలీలు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## నూతన పాలకవర్గానికి ఘనంగా సన్మానం..



ఆలేరు మార్చి 20, ప్రభాతవార్త :
ఆలేరు మున్సిపాలిటీలో ఇటీవల గెలుపొందిన నూతన మున్సిపల్ పాలకవర్గం చైర్‌పర్సన్ బీజాన బాలమణి భాస్కర్, వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, కౌన్సిలర్ లు పాకాల మోనిక హరీష్, వానరసి మరియమ్మ మార్క్, యాట శివ,బీజాని కళ్యాణి మధు, పాశికంటి సంపత్, బోట్ల సంపత్, ఫస్తాం ఆంజనేయులు,మల్లెల సరిత శ్రీకాంత్, జుకంటి సంపత్, జెట్టా నీరజ సిద్దులు,లకు కనకదుర్గ మాత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్బంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, దుర్గామాత ఆశీస్సులతో ప్రజాప్రతినిధులు తమ పదవుల్లో ప్రజలకు సేవాభావంతో పని చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొలుపుల హరినాథ్,ఎగ్గిడి శ్రీశైలం, మంగ నర్సింహులు,కట్టేగోమ్ముల సాగర్ రెడ్డి,ముదికొండ శ్రీకాంత్,వడ్డెమాన్ నరేందర్,బేతి రాములు, ,నీలం పద్మ వెంకట స్వామి, కంతుల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో టీవీ బహుకరణ


ఆలేరు, మార్చి 20 ప్రభాతవార్త :



ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు"మేము సైతం" స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 43 ఇంచుల టీవీని బహుకరించారు. డిజిటల్ విద్యను ప్రోత్సహించడం, ఆన్లైన్ విద్యపై అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ టీవీని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మడిపల్లి నర్సింలు, ఉపాధ్యాయుల సమక్షంలో టీవీని విద్యార్థులకు అందించారు. గ్రామ సర్పంచ్ వడ్ల శోభన్ మాట్లాడుతూ, సంస్థ నిరుపేద విద్యార్థులు, అనాథ పిల్లలు, వృద్ధులు, వికలాంగులు మరియు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సహాయం చేయడంలో ముందుంటుందని తెలిపారు. అనంతరం మేము అధ్యక్షులు కాంగ్రెజ్ వెంకటేశ్వర్లు రాజు మాట్లాడుతూ. కులమతాలకు అతీతంగా గత రెండు సంవత్సరాలుగా మండలంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఎలాంటి లాభాపేక్ష లేకుండా"మానవ సేవే మాధవ సేవ" అనే నినాదంతో సుమారు 20 మంది సభ్యులతో ఈ సంస్థ పనిచేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి తుంగ కుమార్, కోశాధికారి చిక్క శ్రావణ్ కుమార్, సభ్యులు దూసరి మురళీధర్, బిమగని రమేష్, ఎర్రగొల్ల పాండు, కందడి ప్రకాష్ రెడ్డి, సంధ్ర ఉపేందర్, క్రాంతి నాయక్, గల్లు రాజిరెడ్డి, గ్రామ నాయకులు చౌడబోయిన మహేశ్, అయిలయ్య, సురేష్, చంద్రయ్య, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంజయ్య చిత్రపటానికి నివాళులు

తుర్కపల్లి, మార్చి 20 ప్రభాత వార్త



తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన ఈసీఐఎల్ సాక్షి రిపోర్టర్ శ్రీనివాస్ తండ్రి ఆదిమూలం అంజయ్య ఇటీవల మరణించడంతో దిశదినకర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ ,సర్పంచులు సోమల వెంకటేశం, భూక్య రాజారాం నాయక్ గుండా సిద్దులు, ధూప్ సింగ్ నాయక్ నాయకులు ఆదిమూలం అంజయ్య ఆదిమూలం నరేష్, ఆదిమూలం సురేష్, బత్తిని శ్రీనివాస్ , మొలుగూరి శ్రీనివాస్ పాల్గొన్నారు

## అంధకారంలో ఎస్‌సి కాలనీ

ఆలేరు, మార్చి 20 (ప్రభాతవార్త):



ఆలేరు మున్సిపాలిటీ 9వ వార్డు ఎస్‌సి కాలనీలో వీధి దీపాలు పనిచేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని 9వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కందుల వినయ్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ. నాలుగు రోజులుగా కాలనీలో వీధి లైట్లు పనిచేయడం లేదని తెలిపారు. కొత్తగా పాలకవర్గం ఏర్పడినప్పటికీ, స్థానిక కౌన్సిలర్‌కు పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేదని విమర్శించారు. తక్షణమే మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు స్పందించి వీధి దీపాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

## రాకపోకలకు అంతరాయం



రాజాపేట మార్చి 20 ప్రభాతవార్త
రాజపేట యాదగిరిగుట్ట ప్రధాన రోడ్డు మీద ఉన్న పొట్టిమరి వాగు లో నీరు వస్తుండడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడినది. మల్లన్న సాగర్ నుంచి తుంగతుర్తి నియోజకవర్గానికి సాగునీరు అందించడానికి నీటిని ఇటీవల విడుదల చేశారు. అయితే పొట్టి మరి వాగు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులు ఇటీవలనే మొదలుపెట్టడం ప్రస్తుతం నీరు రావడంతో వేసిన పైపుల మీద నుంచి నీరు ప్రవహించడంతో వాహనదారులకు రాకపోకలకు అంతరాయం ఏర్పడినది. వాహనదారులు రఘునాథపురం మీదుగా, లేదా బేగంపేట మీదుగా రాజపేటకు చేరుకోవాలని పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు దారి మళ్లిస్తున్నారు. ప్రయాణికులు జాగ్రత్తలు పాటించాలని కోరుతున్నారు.

## వ్యాధి నివారణ టీకాల పంపిణీ


తుర్కపల్లి, మార్చి 20 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం వేల్పుపల్లి, గుజ్జవానికుంట తండా గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని సర్పంచులు గుండా సిద్దులు, ధూప్ సింగ్ నాయక్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామారావు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న గేదలు ఆవులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తు టీకాలను ఇప్పించాలని కోరారు. గ్రామంలో 343 పశువులకు టీకాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ రామచంద్ర రెడ్డి ,ఎల్ ఎస్ ఏ శేఖర్ ,వెటర్నరీ అసిస్టెంట్లు శంషుద్దీన్, గోపాలమిత్రలు హర్ష, మహేష్ ప్రవీణ్,రైతులు పాల్గొన్నారు

## యాదగిరిగుట్ట దేవస్థానానికి రూ.ఆరు లక్షల విరాళం

యాదగిరిగుట్ట మార్చి 20 (ప్రభాత వార్త ):



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం కు పాలవూరు సీడ్స్ సుదర్శన్ రెడ్డి దంపతులు యాదగిరి గుట్ట అన్నదానం కోసం సుమారు ఆరు లక్షల రూపాయల ను విరాళంగా చెక్కురూపం లో దేవస్థానం ఈవో భవాని శంకర్ కు అందజేశారు.




## జిల్లా కాంగ్రెస్ కమిటీలో ముగ్గురికి చోటు...

రాజాపేట మార్చి 20 ప్రభాతవార్త
రాజాపేట మండలంలోని ముగ్గురు కాంగ్రెస్ నాయకులకు జిల్లా కమిటీలో చోటు దక్కింది. రాష్ట్ర పార్టీ అధ్యక్షులు విడుదల చేసిన జాబితా ప్రకారం కల్వపల్లి గ్రామానికి చెందిన ఇంజ నరేష్, రాజాపేట కు చెందిన అంకతి బాలయ్యలను కార్యదర్శులుగా నియమించగా నరసాపురం గ్రామానికి చెందిన నాగిర్తి రాజిరెడ్డిని జిల్లా పార్టీ ఉపాధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూ జ



రాజాపేట మార్చి 20 ప్రభాతవార్త
రాజాపేట మండలం నరసాపురం గ్రామంలో సర్పంచి ఎమ్మ శిరీష నాగరాజు శుక్రవారం అంగన్వాడి పాఠశాల భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దండే లక్ష్మణ్ ఉప సర్పంచ్ నారపాక కరుణాకర్ వార్డు సభ్యులు మాజీ జెడ్పీటిసి నాగిర్తి రాజిరెడ్డి గ్రామస్తులు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు నిధులు మంజూరు చేసిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు చెప్పారు.

## ఉచిత వైద్య శిబిరం



రాజాపేట మార్చి 20 ప్రభాతవార్త
రాజాపేట మండలం బసంతాపురం గ్రామంలో శుక్రవారం ఎం బి ఆర్ ఫౌండేషన్ ద్వారా శుక్రవారం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని మందుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మెడిసిటీ హాస్పిటల్ మేడ్చల్ బ్రాంచ్ వారు నిర్వహించిన ఈ కార్యక్రమంలో రక్త పరీక్షలు జరిపారు. అవసరం ఉన్నవారికి మందులు ఉచితంగా ఇచ్చారు. గ్రామ సర్పంచ్ మెండు రత్నమాల సత్తిరెడ్డి, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, ఎంబీర్ ఫౌండేషన్ చైర్మన్ మెండు భాస్కర్ రెడ్డి, అధ్యక్షుడు గంధమల బాలకృష్ణ,ఉపేందర్ రెడ్డి మెండు సాయి రెడ్డి వడ్లకొండ మహేష్ బాబు వడ్లకొండ శివ ముల్కలపల్లి సాయి గుండ్లపల్లి శ్రీనివాస్ గుండ్లపల్లి వినయ్ మెండు మహేందర్ రెడ్డి మెండు మధుసుందన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

ఆలేరు మార్చి 20 ప్రభాతవార్త :
శారజీపేట గ్రామానికి చెందిన ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుకు కిష్టయ్య తల్లీ చిలుకు రాజమల్లమ్మ మరణించడంతో ఆమె కుటుంబానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగామ ఉపేందర్‌రెడ్డి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చిలుకు నాగరాజు, సర్పంచ్ కంతి మధు, వార్డ్ మెంబర్లు పెం డ్యాల నాగరాజు, కంటి బాలరాజు, కంతి బిక్షపతి, పార్టీ సీనియర్ నాయకులు పుట్టల స్వామి, నారి మల్లయ్య, మరిగాడు శ్రీనివాస్ కంతి రాములు, పూటల దశరథ, ఆడెపు స్వామి మల్లపురం శ్రీనివాస్ చిలుకు ప్రకాష్ చిలుకు చంద్రశేఖర్ చిల్కు శ్రీశైలం చిలుకు శ్రీను పుట్టల గణేష్ కంతి మహేందర్, దూడల కళ్యాణ్ జెరిపోతుల కృష్ణ జరిపోతుల మల్లేష్ పుట్టల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక రంజాన్ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ వాణి శ్రీకాంత్ రాజు

సూర్యాపేట టౌన్, మార్చి 20, (ప్రభాతవార్త):
మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం అని ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజు అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ఆరాధ్య ఫౌండేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రంజాన్ పర్వదినం సందర్భంగా మత వేరైనా అందరం మనుషులం ఒక్కటే అనే లౌకిక



భావనతో మానవసేవే మాధవసేవ అనే వేద కాలపు మాటను నిజం చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా పేదలకు, అనాధలకు, ఎంతోమందికి సేవలందిస్తుందని అందులో భాగంగానే సుమారు యాభై మంది పేద ముస్లింలకు తొమ్మిది రకాల వస్తువులతో కూడిన రంజాన్ తోఫా అందజేసి మాట్లాడారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు ఎంతో నిష్ఠతో సహనం క్రమశిక్షణతో 30 రోజులపాటు ఉపవాసం ఉంటారని అల్లా ఆశీస్సులు ప్రతి ఒక్కరు ఉండాలని ఆకాంక్షి ంచారు. పేదలకు సేవా కార్యక్రమాలు చేయడంలో ఆరాధ్య ఫౌండేషన్ ముందుంటుందని అన్నారు. ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీధర్, ఫౌండేషన్ జిల్లా మైనారిటీ అధ్యక్షులు షేక్ సయ్యద్ , ఫౌండేషన్ పట్టణ మైనార్టీ అధ్యక్షులు యూసుఫ్ షరీఫ్, మాజీ సర్పంచులు వల్ల దయాకర్, సజ్జన్ నాయక్ లు , తోపాటు గంగయ్య, మహేష్ ,గిరి , భద్రబోయిన సైదులు, నాగేంద్ర చారి, ప్రవీణ్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి పట్టణ కమిటీ అధ్యక్షులుగా యామా సంతోష్

సూర్యాపేట టౌన్, మార్చి 20, (ప్రభాతవార్త):



అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సూర్యాపేట పట్టణ కమిటీ అధ్యక్షులుగా యామా సంతోష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు రాజ్ దేశ్ పాండే, రాష్ట్ర అధ్యక్షులు సిమా నరేందర్, జిల్లా అధ్యక్షులు అర్వపల్లి సత్యనారాయణ సమక్షంలో ఈ నియామకం జరగడం చాలా సంతోషకరమని అన్నారు. నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ సంఘ ఆశయాలను ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.

## మార్కెట్కు రెండు రోజులు సెలవు.

తిరుమలగిరి మార్చి 20 ప్రభాతవార్త.
సమస్త రైతు సోదరులకు వ్యాపారస్తులకు గుమస్తాలకు దడువాయిలకు మరియు కార్మికులకు తెలియజేయు ఏమనగా తేదీ 21 శనివారము రంజాన్ పండుగ సందర్భంగా మరియు 22 ఆదివారం వారంతపు సెలవు కావున మార్కెట్ యార్డ్ గేటు తీయబడదు. అని మార్కెట్ కార్యదర్శి సురేష్ తెలిపారు ఈ సెలవుల రోజులలో రైతు సోదరులు మార్కెట్ యార్డుకు ఎలాంటి సరుకులు తీసుకురాకుండా చూసుకునే బాధ్యత ప్రతి యొక్క కమిషన్ దారుని పైన ఉన్నది. ఒకవేళ సరుకులు తెచ్చినచో ఆ రైతుకు మరియు సరుకులకు ఆ యొక్క కమిషన్ దారుడే బాధ్యత వహించవలసి ఉంటుంది. మార్కెట్ తిరిగి తేదీ 23 సోమవారం ఉదయం 5.00 గంటల నుండి 10.00 ల వరకు గేట్ తీసి ఉంటుంది కావున గమనించగలరు. ఆయన చెప్పారు

## రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ అంకెల గారడే

తుంగతుర్తి. మార్చ్ 20. ప్రభాతవార్త
శాసన సభలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ మరోసారి ప్రజలను మోసం చేసే విధంగా ఉందని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలుగా పాలన



చేస్తున్న ప్రభుత్వం ముచ్చటగా మూడోసారి ప్రవేశ పెట్టిన బడ్జెట్ అంకెల గారడిగా మారిందని అన్నారు. ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న వృద్ధులకు. మహిళలకు. వికలాంగులకు. నిరుద్యోగ యువతకు నిరాశే ఎదురైందని అన్నారు. ఆరు గ్యారెంటీలకు వెంటనే చట్టబద్ధత కల్పిస్తామని ప్రజలనుమోసం చేసి గత సంవత్సరం బడెజెట్ కన్నా 6వేలకోట్లు తగ్గించడం అంటే అన్నివర్గాల కు నిరాశే కదా అన్నారు. మొత్తం బడ్జెట్ గత బడ్జెట్ కన్నా 20వేల కోట్ల రూపాయలు ఎక్కువ చేసి ఆరు గ్యారెంటీల కు 6వేలకోట్లు తక్కువ కేటాయించడమంటే ఇంకా వాటిలో కోతలు పెడతారా అని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రాజీవ్ యువశక్తి లాంటి పథకాలు ఇస్తామని చెప్పిన మాటలు నీటి మూటలేనా అని ఎద్దేవా చేశారు. ఇలాంటి మోసపూరిత బడ్జెట్ ప్రవేశపెట్టి ప్రజలను మాయ చేసి మారేడు కాయలు చేసే కాంగ్రెస్ పార్టీ కి రానున్న ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో తగిన గుణ పాఠం చెప్పాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్ ,మండల నాయకులు తునికి సాయిలు. గోపగాని రమేష్. చింతకుంట్ల భాస్కర్, గోపగాని వెంకన్న పాల్గొన్నారు.

## సబ్సిడీపై రైతులకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ.

తిరుమలగిరి మార్చి 20 ప్రభాతవార్త.



తిరుమలగిరి మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో శుక్రవారం నాడు మూడు రోటవేటర్లు, రెండు ఎం బి ప్లవు లు, ఐదు కల్టివేటర్లు రైతు సోదరులకు సబ్సిడీపై ఇవ్వడం జరిగినది. ఏఈఓ వెంక రెడ్డి తెలిపారు. రైతులు ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సబ్సిడీపై లబ్ది పొందిన రైతులు తదితరులు ఉన్నారు.

## కాసర్లపహాడ్ పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

జాజిరెడ్డిగూడెం మార్చి 20 (ప్రభాత వార్త):
మండలంలోని కాసర్లపహాడ్ ఎంపీపీఎస్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ బాధ్యతలను స్వీకరించి ఉపాధ్యాయులు, అధికారులు వంటి పాత్రలను పోషిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి బాలు నాయక్, ఏపీసీ చైర్మన్ నూర్జా బేగం, అలాగే గ్రామ సర్పంచ్ మంచాల లలిత రామ్మూర్తి, ఉపసర్పంచ్ బుషిపాక శ్రీనివాస్, కూరాకుల యుగేందర్, కొంగర సంజీవ, అజారుద్దీన్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎ ా ం ఁ ా ల



ప్రధానోపాధ్యాయులు ఇరుకుల్ల వెంకటేశ్వర్లు, డబ్బేటి యాదగిరి, భూపతి శ్రీనివాస్, కోన పుష్పలతతో పాటు గ్రామ పెద్దలు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భూసేకరణ పనులను పరిశీలించిన ఆర్డిఓ.

తిరుమలగిరి మార్చి 20 ప్రభాతవార్త.
తిరుమలగిరి మండలంలో దేవాదుల కాలువ పనుల భూసేకరణ కోసంసూర్యాపేట ఆర్డిఓ. వేణు మాధవరావు శుక్రవారం నాడు సర్వేయర్ తో కలిసి దేవదుల భూసేకరణ క్షేత్రస్థాయి తనిఖీకి హాజరయ్యారు. ఈ తనిఖీలో 12 టీఈ 2ఆర్, 11 ఆర్ 2ఆర్, 11 ఆర్ 3ఆర్ మరియు 11ఆర్ 4ఆర్ మైనర్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ పనులు జరుగుతున్న పనులను పరిశీలించి త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు ఆయన వెంట తిరుమలగిరి తాసిల్దార్ హరిప్రసాద్ ఆర్ఐ జార్జి రెడ్డి తదితల్ పాల్గొన్నారు






## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

తుంగతుర్తి . మార్చి 20.. ప్రభాత వార్త



మండల పరిధిలోని వెలుగు పల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు కుమ్మరి వెంకన్న 48 గుండెపోటుతో ఇటీవల మృతి చెందాడు. దీంతో గ్రామానికి చెందిన ట్రాక్టర్ యూనియన్ సభ్యులుశుక్రవారం మృతిని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుని కుటుంబ సభ్యులకు 70 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు . సహాయం అందించిన వారిలో యూనియన్ ఉపాధ్యక్షులు వంగాల మల్లారు ,ప్రధాన కార్యదర్శి సర్గం శ్రీను ,కోశాధికారి గుడిపాటి శ్రీహరి ,సభ్యులు మల్లె పాక ముత్తయ్య, గుండా శ్రీను, మోదాల సైదులు, వెంకన్న ,సతీష్, శ్రీను , యాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీపై వ్యక్తిగత వ్యాఖ్యలు తగవు: డా. రేఖ బోయలపల్లి

జాజిరెడ్డిగూడెం మార్చి 20 (ప్రభాత వార్త):



లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ చేసిన వ్యాఖ్యలను పత్రిక ప్రకటనలో తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి తీవ్రంగా ఖండించారు. ఇటువంటి వ్యాఖ్యలు బీజేపీ రాజకీయ సంస్కృతి ఏ స్థాయికి దిగజారిందో చూపిస్తున్నాయని ఆమె విమర్శించారు. రాహుల్ గాంధీపై వ్యక్తిగత దాడులు చేయడం అంటే ఆయనను ఎన్నుకున్న కోట్లాది ప్రజల తీర్పును అవమానించడం వంటిదని ఆమె మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి భాష, వ్యాఖ్యలు అసలు అంగీకారయోగ్యం కావని స్పష్టం చేశారు. మహిళా సాధికారత కోసం రాహుల్ గాంధీ నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని ఆమె పేర్కొన్నారు. భారత్ జోడో యాత్రలో మహిళలతో మమేకమై వారి సమస్యలను వినడం, రాజకీయాల్లో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలనే స్పష్టమైన వైఖరి ఆయన నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు. మహిళల భద్రత, గౌరవం, ఆర్థిక స్వావలంబన అంశాలపై ఆయన కృషి కొనసాగుతోందని, మహిళలు దేశ అభివృద్ధిలో భాగస్వాములుగా ఎదగాలనే దిశగా పనిచేస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలను పక్కనబెట్టి వ్యక్తిగత విమర్శలు చేయడం బీజేపీ నాయకుల బలహీనతకు నిదర్శనమని విమర్శించారు. రాహుల్ గాంధీ మాత్రం సామాజిక న్యాయం, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించే నాయకుడని స్పష్టం చేశారు. దేశానికి గౌరవం, సమానత్వం, సాధికారతను ముందుకు తీసుకెళ్లే నాయకత్వం అవసరమని, ఆ విలువలను నిలబెట్టే నాయకుడిగా రాహుల్ గాంధీ కొనసాగుతున్నారని డా. రేఖ బోయలపల్లి పేర్కొన్నారు.

## ఆలయంలో అమ్మవారికి ఉంజల్ సేవ



**యాదగిరిగుట్ట మార్చి 20 (ప్రభాతవార్త ):**

యాదగిరిగుట్టశ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం లో శుక్రవారం ఆండాళ్ అమ్మ వారికి ఊంజలి సేవోత్సవంను ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి పంచ సూక్తాలతో ఆలయ అర్చకులు చదివి పంచోపనిషత్తులు దశ శ్రాంతులతో ఘనంగా అభిషేకం గావించారు అనంతరం అమ్మవారికి పట్టు వస్త్రాలను ధరింపజేసి వివిధ రకాల పుష్ప మాలికలతో శోభాయమానంగా అలంకారం చేశారు.



పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు ఈ సేవను నిర్వహించారు. శుక్రవారం అమ్మవారి సేవలు పురస్కరించుకొని సాయంత్రం వేళ అమ్మవారి మూల విగ్రహాన్ని అందంగా అలంకరించి ప్రత్యేక సేవలో అదృష్టం చేసి ఆలయ తిరువీధులలో ఊరేగించారు. అమ్మవారికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అమ్మవారిని ప్రధాన ఆలయం నందు అద్దాల మండపంలో అధిష్టింపజేసి ఊంజల్ సేవోత్సవం నిర్వహించారు.... ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వెంకటాచార్యులు, సందీప్ ఆచార్యులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో బీజేపీ ఎన్నికల సమీక్ష సమావేశం



**యాదగిరిగుట్ట మార్చ్ 20 (ప్రభాతవార్త):**

యాదగిరిగుట్ట మున్సిపల్ ఎన్నికలలో రెండు సీట్లు గెలుచుకున్న బిజెపి స్థానిక లక్కీ ఫంక్షన్ హాల్లో బిజెపి ఎన్నికల సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా నూతన కౌన్సిలర్లు కర్రె మాధవి,బోడ రాధలు మాట్లాడుతూ యాదగిరి గుట్ట చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి రెండు సీట్లు గెలుచుకొని విజయ దుందుభి మోగించిన బిజెపికీ స్థానిక ప్రజలు పట్టం కట్టారని అదే ఊపుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సైతం గెలుపు పాట పట్టే విధంగా కృషి చేస్తామని తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ ఎన్నికలలో గెలిచి అతిపెద్ద ప్రతిపక్ష పార్టీగా బిజెపిని ఉంచినందుకు కార్యకర్తలకు స్థానిక ప్రజలకు ఎంతో రుణపడి ఉంటామని కౌన్సిలర్లు తెలిపారు. మున్సి పల్ ఎన్నికలలో బిజెపిని గెలవడానికి స్థానిక కార్య కర్తలు ఎంతో కృషి చేసినం దుకు బిజెపి కార్యకర్తలకు గెలిచిన కౌన్సిలర్లు చిరు సన్మానం చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులుస్టేట్ కౌన్సిల్ నెంబర్ రచ్చ శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ మండల జిల్లా కౌన్సిల్ నెంబర్ ఆకుల చంద్రమోళి , టౌన్ జనరల్ సెక్రటరీ మందోజు నరేష్ జేల్లా భానుచందర్ కౌన్సిలర్లు బోడ రాధ సురేష్ కర్రె మాధవి కార్యదర్శులు ఆవుల సత్యనారాయణ పలుగుల సురేష్ దొమ్మాట ప్రభాకర్ ,సీనియర్ నాయకులు తాళ్ల భాస్కర్ రెడ్డి రంగా సత్యం అశోక్ శ్యాంసుందర్ లెంకల పల్లి శ్రీనివాస్ బందారపు మల్లేష్ , మిట్ట వీరేష్ , వెంకట్ రెడ్డి , వాసు దేవరెడ్డి ,బాలరాజు, వెంకటేష్, మిర్యాల కృష్ణ ,బుచ్చి బాబు,శ్రీశైలం , స్వాతి, అంజలి , అనూష అజయ్,వంశీ ,నరేష్ ,శ్రీనాథ్ ,శ్యామ్ ,లక్ష్మయ్య , సాయి, పాల్గొన్నారు. లెంకల పెల్లి శ్రీనివాస్, రంగా సత్యనారాయణ, మిట్ట వీరేష్ ఆకుల గిరిబాబు, జగనే నవీన్ కుమార్, శ్రీధర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీ రంజాన్ తోఫా అందజేత

**చౌటుప్పల్, మార్చి 21 ప్రభాతవార్త**



రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరులకు ప్రకటించిన "రంజాన్ తోఫా" కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ మున్సిపాలిటీలో ముస్లిం మైనార్టీ కుటుంబాలకు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ పావని రమేష్ గౌడ్ , 20వ వార్డు కౌన్సిలర్ ఎండి హన్ను బాయ్, ఈద్గా అధ్యక్షుడు ఎండి బాబా షరీఫ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చిన తోఫా ముస్లిం మైనార్టీలకు ఎంతగానో బోధపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఆర్ షాది ఖానా చైర్మన్ కరీం , చోటే బాయ్ , బాబ్జాని , రఫీ, ఏజాస్, షరీఫ్, అప్సర్, అన్ని మసీదుల అధ్యక్షులు, జమీర్ రాయల్ యూత్ అధ్యక్షులు యూనుస్, అలీమ్‌నయీమ్ భాష పాల్గొన్నారు.

## విద్యార్థులకు రుచికరమైన భోజనం పెట్టాలి

**చౌటుప్పల్, మార్చి 20 ప్రభాతవా**



విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. మండలంలోని చిన్నకొండూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారని, పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన ఆహారం అందించాలని, ఎప్పటికప్పుడు తాజాగా ఉన్న కూరగాయలు మాత్రమే వంటకు ఉపయోగించాలన్నారు. పాఠశాల వంటగదిని, విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. మరుగుదొడ్ల ను పరిశీలించి టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఆర్ ఓ ప్లాంట్ లో మంచినీటి సౌకర్యం గురించి అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ నీ జీవిత లక్ష్యం ఏమిటి అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి పరీక్షలు ఎలా రాస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకొని కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత ఫలితాలు సాధించాలని, తమ లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. వెనుకబడిన సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదవాలని విద్యార్థులకు కలెక్టర్ సూచనలు చేశారు. పరీక్షలు వ్రాసే సమయంలో భయాందోళనకు గురికాకుండా మంచి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాయాలన్నారు. 10వ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించడం ద్వారా భవిష్యత్ లో ఉన్నత చదువులకు వెళ్ళవచ్చని అన్నారు. ప్రతి విద్యార్థి మంచి మార్కులతో పాస్ అవ్వాలని కలెక్టర్ విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జూదరుల అరెస్టు



**హాలియా ప్రభాతవార్త మార్చి 20**

హాలియా పట్టణం ఎస్సి కాలనీ శివారు ప్రాంతం లో శుక్రవారం కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్న సమాచారం అందడంతో దాడి చేసి ముగ్గురిని పట్టుకోగా, మరో ముగ్గురు పరారైనట్లు ఎస్సై ప్రశాంత్ తెలిపారు. వారి నుంచి రూ. 2760 నగదు, 4 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## పీఆర్‌సీ ప్రస్తావన లేకపోవడం విచారకరం.

**జనగామ టౌన్, మార్చి 20 ప్రభాతవార్త :**

తెలంగాణ రెండో పీఆర్సీ అమలు గురించి గానీ, అదనపు నిధుల కేటాయింపు గురించి గానీ బడ్జెట్ లో మాట మాత్రంగానైనా ప్రస్తావించకపోవడం ఉద్యోగ, ఉపాధ్యాయులను నిరాశకు గురిచేసిందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.చంద్రశేఖర్ అభిప్రాయం వ్యక్తంచేశారు. ఇప్పటికే పిఆర్సీ అమలు 33నెలలు ఆలస్యమైందని, అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో మంచి పిఆర్సీ అమలు చేస్తామని మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని 27 నెలలు గడుస్తున్నా నిలబెట్టుకోకపోవడం విచారకరం అన్నారు. పెండింగ్ డిఎలు, పెండింగ్ బిల్లులు, 2024మార్చి నుండి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు గురించి ప్రస్తావనే లేదన్నారు. =




## భవిష్యత్తుకు భరోసాగా రాష్ట్ర బడ్జెట్ :కాంగ్రెస్ నేత ఐలయ్య

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 21 ప్రభాతవా ర్త**



రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన 2026 27 రాష్ట్ర బడ్జెట్ భావితరాల భవిష్యత్తు కు భరోసా గా ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జక్కలి ఐలయ్య అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మూడు లక్షల 24 వేల 234 కోట్ల ( 3,24,234 )తో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ ప్రజల ఆశలు ఆకాంక్షలు అనుగుణంగా ఆర్భాటాలకు పోకుండా వాస్తవాలకు దగ్గరగా ఉందన్నారు. ఈ బడ్జెట్లో విద్యకు 26,674 కోట్లతో బడ్జెట్లో పెద్దపీట వేశారన్నారు. వైద్యానికి, పంచాయతీ గ్రామీణ అభివృద్ధి కొరకు రు.33, 688 కోట్ల తో అధిక ప్రాధాన్యత ప్రభుత్వం ఇచ్చిందన్నారు. వ్యవసాయం, ఇరిగేషన్ కలిపి రూ.45 వేల కోట్లకు పైగా బడ్జెట్ లో పెట్టి రైతులకు కూడా ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులు బడుగు బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీలు, మైనార్టీలు, విద్యార్థి, యువత అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి దోహదపడుతుందన్నారు. భావి తరాల భవిష్యత్తుకు ఈ బడ్జెట్ లో ప్రభుత్వం బాటలు వేసిందన్నారు. ఈ బడ్జెట్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సాగునీటి పెండింగ్ ప్రాజెక్టుల తో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు అధికంగా నిధులు కేటాయింప చేస్తారని ఆశ భావం వ్యక్తం చేశారు.

## సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవ ఏర్పాట్ల పరిశీలన

**చౌటుప్పల్, మార్చి 21 ప్రభాతవా**



చౌటుప్పల్ లోని శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఈనెల 27న శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని అందరు తగ్గట్టుగా ఏర్పాటు చేయాలని స్థానిక మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ లోని ఆర్టిసి బస్టాండ్ స్థలంలో కల్యాణోత్సవాలు ఏర్పాట్లను వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, పురపాలక వైస్ చైర్మన్ గోషిక వినయ్ కుమార్ లతో కలిసి స్థల పరిశీలన చేశారు. శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి దేవాలయ కమిటీకి పలు సూచనలు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి అద్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్, కౌన్సిలర్లు దేప రమ్య రాజు, బద్రి గాలయ, ధర్మకర్తలు కాంశెట్టి చంద్రశేఖర్, తడక వెంకటేశం, తూర్పాటి నరసింహ, వర్కాల రవి గౌడ్, పబ్బు శ్రీకాంత్ గౌడ్, చెరుకు లింగస్వామి గౌడ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోపి ఆశయాలను సాధిద్దాం

**చౌటుప్పల్, మార్చి 21 ప్రభాతవా**

ప్రజా ఉద్యమ నాయకుడు తిరందాసు గోపి ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త సైనికులుగా పనిచేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు గురు కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం చౌటుప్పల మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం సీనియర్ నాయకులు తిరందాసు గోపి 9వ వర్ధంతి వేడుకలను శుక్రవారం కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోపి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమయంలో ఆయన మాట్లాడుతూ తిరందాసు గోపి కార్మికుల, కర్షకుల, హక్కుల సాధనకై పోరాడి సాధించిన కార్మిక నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, గంగాదేవి సైదులు, నాయకులు బత్తుల దాసు, బండారు నరసింహ, బత్తుల శ్రీశైలం, బొడ్డు అంజిరెడ్డి, ఆకుల ధర్మయ్య, ఉష్కాగుల రమేష్, చికూరు ఈదయ్య, కందగట్ల ఆనంద్, బోయ యాదయ్య, బత్తుల లక్ష్మయ్య, సప్పిడి శ్రీనివాసరెడ్డి, బత్తుల రమేష్, కలకుంట్ల శివ, కనకయ్య, రాములు, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఇక్కత్ చేనేత చీరలు, ఫ్యాబ్రిక్ ఉత్పత్తులు మార్కెట్లో ప్రత్యేకమైన బ్రాండ్‌గా ఉండాలి

## జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

*చౌటుప్పల్, మార్చి 20 ప్రభాతవార్త*

ఇక్కత్ చేనేత చీరలు, ఫ్యాబ్రిక్ ఉత్పత్తులు మార్కెట్లో ప్రత్యేకమైన బ్రాండ్‌గా ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. చౌటుప్పల్ మండలంలోని ఎల్లంబావి గ్రామంలో రూర్బన్ ప్రాజెక్ట్ కింద నెలకొల్పిన మహిళా ఇక్కత్ హస్త కళా పరస్పర సహకార సంఘం సొసైటీ ని శుక్రవారం కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సభ్యుల తో మాట్లాడి వారి సమస్యలు, ఉత్పత్తి విధానం, మార్కెటింగ్ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఉన్న షెడ్ సరిపోవడం లేదని ఇంకో షెడ్ ను ఏర్పాటు చేయాలని, బోర్ మోటార్ సౌకర్యం కల్పించాలని, ఉత్పత్తులను అమ్ముకోవడానికి మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని వారు కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చేనేత ఉత్పత్తులకు నాణ్యతను పెంచుతూ, ఆధునిక డిజైన్లు, మార్కెటింగ్ పద్ధతులను అవలంబించడం ద్వారా మన జిల్లాలో ఉత్పత్తి అవుతున్న ఇక్కత్ చీరలకు, ఫ్యాబ్రిక్ ఉత్పత్తులకు దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు తీసుకురావచ్చని సూచించారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఉత్పత్తులను ఆన్‌లైన్ మార్కెట్లలో కూడా విక్రయించే అవకాశాలను



పరిశీలించాలని తెలిపారు. ఇక్కత్ చీరలు ప్రత్యేకతను కాపాడుతూ ఒక బ్రాండ్‌గా నిలిపేందుకు అన్ని విధాలుగా సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. పోచంపల్లి, కొయ్యలగూడెం ఇక్కత్ చీరలు, ఫ్యాబ్రిక్ ఉత్పత్తులకు సంప్రదాయ నైపుణ్యం, ప్రత్యేక డిజైన్లు, నాణ్యతతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందినవని, ఈ ప్రత్యేకతను మరింత బలోపేతం చేసి ఒక స్థిరమైన బ్రాండ్ ఇమేజ్ను సృష్టించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటామన్నారు. ప్రింటింగ్ చీరలకు, చేనేత చీరలకు గల తేడాలను సాటి చెప్పాలని అన్నారు. డిజిటల్ మార్కెటింగ్ పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇక్కత్ మహిళా సొసైటీ కి వారు కోరినట్లు అదనంగా మరొక షెడ్డుకు, బోర్ మోటార్ గురించి ఎస్టిమేట్స్ సిద్ధం చేసి ప్రతిపాదనలను పంపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మహిళా సొసైటీ కి హైదరాబాద్ లో శిల్ప రామారంలో ఒక షాప్ ను కేటాయించుటకు కృషి చేస్తానని, సొసైటీ ప్రత్యేక లోగో, లేబుల్ రూపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, కొయ్యలగూడెం గ్రామ సర్పంచ్ కైరంకొండ స్వప్న అశోక్, ఎల్లంబావి గ్రామ సర్పంచ్ గంజి వనజ కృష్ణ, అడిషనల్ డి ఆర్ డి ఓ సురేష్, చేనేత శాఖ డెవలప్మెంట్ ఆఫీసర్ బలరాంరెడ్డి, ఎంపీడీవో సందీప్ కుమార్, మహిళా ఇక్కత్ సహకార సంఘం అధ్యక్షురాలు లత, కార్యవర్గ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు.

## రాష్ట్రఆహార,పౌరసరఫరాలు ,భారీ నీటి పారుదల శాఖ మాత్యులు నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి.

*సూర్యాపేట, మార్చి20, ప్రభాతవార్త:*



ముస్లిం సోదర, సోదరీమణులకు కుటుంబ సభ్యులు రంజాన్ పండుగ సందర్భంగా రాష్ట్ర ఆహార, పౌరసరఫరాలు , భారీ నీటి పారుదల శాఖ మాత్యులు నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, దాన ధర్మాల ద్వారా ఈ పవిత్ర మాసం సహనాన్ని, సేవాభావాన్ని, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. రంజాన్ పండుగ శాంతి, సౌహార్దం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూ ఆనందంగా సామరస్యంతో ఈ పండుగను జరుపుకోవాలని ఆయన సూచించారు. సమాజంలో ప్రేమ, పరస్పర గౌరవం మరింత బలపడాలని, అందరికీ ఆరోగ్యం, సంతోషం కలగాలని ఈ సందర్భంగా మంత్రి ఆకాంక్షించారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ తప్పులు లేకుండా పూర్తి చేయాలి

## రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

*నల్గొండ టౌన్ మార్చి 20, ప్రభాత వార్త:*

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎలాంటి తప్పులు లేకుండా సమర్థవంతంగా పూర్తి చేయాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. ఓటర్ల జాబితా ఖచ్చితత్వం అత్యంత ముఖ్యమని తెలిపారు. శుక్రవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదిత్య భవన్ లో ఏఈఆర్వోలు, తహసిల్దారులు, ఏ ఎల్ ఎం టి ల తో సమీక్ష నిర్వహించారు .

ఓటర్ల జాబితా ఖచ్చితత్వం అత్యంత ముఖ్యమని, అన్ని ; వివరాలను క్రమ పద్ధతిలో డేటా ఎంట్రీ చేసి సమయానికి పబ్లిష్ చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. పోలింగ్ స్టేషన్ వారీగా ఎన్యుమరేషన్ ఫ్లాన్లు రూపొందించి, చనిపోయినవారి పేర్లు, డూప్లికేట్ ఓట్లు, షిఫ్టింగ్ ఓటర్ల పేర్లను తొలగించాల్సిందిగా సూచించారు. ఈ వివరాలను పోలింగ్ కేంద్రాల్లో ప్రదర్శించాలన్నారు. అదనంగా, స్వచ్ఛమైన మరియు ఖచ్చితమైన ఎలక్ట్రోరల్ రోల్ తయారీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం కొత్త కార్యక్రమం కాదని, స్వాతంత్ర్యం తర్వాత ఇప్పటివరకు 8 సార్లు నిర్వహించబడిందని, ప్రస్తుతం తొమ్మిదో సారి జరుగుతోందని వివరించారు. గతంలో 2002లో ఈ ప్రక్రియ నిర్వహించబడిందని తెలిపారు. సాధారణంగా ప్రతి సంవత్సరం ఓటర్ల జాబితాను సవరించి, నిర్ణీత తేదీ వరకు ఉన్న ఓటర్ల పేర్లతో కొత్త ఫోటోలతో కూడిన జాబితాను ప్రచురిస్తారని, అయితే సమగ్ర కార్యక్రమంలో 2002 ఓటర్ల జాబితాను కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. సర్ లోటటురుగా నమోదు కావడానికి భారతీయ పౌరుడై ఉండాలని, 18 సంవత్సరాలు పూర్తై ఉండాలని, సంబంధిత నియోజకవర్గంలో నివాసి అయి ఉండాలని స్పష్టం చేశారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం సవ్యంగా నిర్వహించేందుకు గానుబూత్ స్థాయి అధికారులకు బిఎల్వోలు ప్రత్యేక శిక్షణలు నిర్వహించామని, కుటుంబాల వారీగా ఫోటో మ్యాపింగ్ చేసి ఓటర్ల వివరాల్లో మార్పులు, చేర్పులు చేయాలని తెలిపారు. మల్టీపుల్, డూప్లికేట్, చనిపోయిన మరియు షిఫ్టింగ్ ఓటర్ల పేర్లను తప్పనిసరిగా తొలగించాలని ఆదేశించారు. ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటురుగా నమోదు అయితే వెంటనే వాటిని తొలగించుకోవాలని, లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ 77 శాతం పూర్తైందని, మిగతా పనిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఎవరైనా ఉద్యోగస్తులు ఎస్ఐఆర్ ప్రక్రియలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఇతర రాష్ట్రాల్లో ఇలాంటి కారణాలతో ఉద్యోగాలు కోల్పోయిన ఘటనలు చాలా ఉన్నాయని తెలిపారు. ఓటర్ జాబితాలో ఖచ్చితమైన మ్యాపింగ్ చేయాలని, బిఎల్ఓలు, సూపర్వైజర్లు జాగ్రత్తగా పని చేయాలని సూచించారు. ఎక్కడైనా బిఎల్ఓ పోస్టులు ఖాళీగా ఉంటే వెంటనే నియామకాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశానికి స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, ఎన్నికల డిటి విజయ్, ఎఈఆర్వోలు, తహసిల్దార్లు, ఏ ఎమ్ ఎల్ టి. హాజరయ్యారు .



# పవిత్ర రంజాన్ మాసంలో చేపట్టిన ఉపవాస దీక్షలు ఫలించాలి.

*సూర్యాపేట,మార్చి 20 ప్రభాత వార్త :*

రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అల్లా ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, పవిత్ర రంజాన్ మాసంలో చేపట్టిన ఉపవాస దీక్షలు ఫలించాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం త్యాగాలకు, మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో కులమతాల ఐక్యతను పెంపొందించడంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆయన పాలనలోనే అన్ని మతాల పండుగలకు ప్రాధాన్యత పెరిగి, అధికారికంగా నిర్వహించే సంప్రదాయం బలపడిందని వివరించారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా సమాజంలో సామరస్య వాతావరణం నెలకొల్పిన నాయకుడు కెసిఆర్ అని కొనియాడారు. గంగాజమున తహజీబ్ స్ఫూర్తితో తెలంగాణలో అన్ని మతాల ప్రజలు కలిసిమెలిసి జీవిస్తున్నారని తెలిపారు. గత పన్నెండేళ్లుగా రాష్ట్రంలో పండుగలు ప్రశాంత వాతావరణంలో ఆనందంగా జరుగుతున్నాయని చెప్పారు. ఇదే సాంస్కృతిక వారసత్వాన్ని ముందుతరాలకు అందించే బాధ్యత మనందరిదని పేర్కొన్నారు. ఈ ఏడాది కూడా రంజాన్ పండుగను ఐక్యతతో, ప్రశాంతంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.



# ఆశాలకు 18,000 వేలు ఫిక్స్ వేతనం ఇవ్వాలి

## పట్టణంలో భారీ ర్యాలీ

## మంత్రి కార్యాలయం ముట్టడి

## ఆర్డీవో అశోక్ రెడ్డి కు వినతి

*నల్గొండ టౌన్ మార్చి 20, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆశా వర్కర్లకు ఫిక్స్ 18వేల వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ వద్ద గల మంత్రి క్యాంపు కార్యాలయం ముట్టడిలో భాగంగా దొడ్డి కొమరయ్య భవన్ నుండి పెద్ద గడియారం వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇందిరా భవన్ ముట్టడి చేయగా పోలీసులు జోక్యం చేసుకొని ఆర్డిఓ అశోక్ రెడ్డిని పిలువగా వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ.. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు 18 ఫిక్స్ వేతనం ఇస్తామని హామీ ఇచ్చారని



అందుకు అనుగుణంగా బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మూడు నెలల నుండి పారితోషకాలు రావడం లేదని వెంటనే చెల్లించాలని కోరారు. ఆశా వర్కర్లపై టార్గెట్లు పెట్టి మానసిక వేదనకు గురి చేస్తున్నారని అనేకమంది ఆశా వర్కర్లు గుండెకి గురై మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫిక్స్ వేదన నిర్ణయించాలని పారితోషకాల విధానం రద్దు చేయాలని ఆరోగ్య శాఖ సంబంధంలేని ఇతర పనులు చేయించవద్దని అన్నారు. బడ్జెట్ సమావేశాల్లో ఆశాల సమస్యలు పరిష్కరించే విధంగా ఎన్ హెచ్ ఎం స్కీంకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మహేశ్వరి, కార్యదర్శి తవిటి వెంకటమ్మ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, లేకపాక రాజు, సహాయ కార్యదర్శులు పెంజర్ల సైదులు, జిల్లా కమిటీ సభ్యులు ఏదుళ్ళ సునీత, ఆదిమల్ల సుధీర్, సిహెచ్ అనురాధ, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు సైదమ్మ, రేణుక, నవనీత, కవిత, శైలు పాల్గొన్నారు.

# గ్రామాలలో బెల్ట్ తీసేది ఎవరు?

**కోదాడ టౌన్ మార్చ్ 20 ప్రభాతవార్త**

కోదాడ నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలలో శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్న మద్యం మహమ్మారికి కారణమైన బెల్ట్ షాపులపై ఎవరు చర్యలు తీసుకుంటారని పలువురు గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. కోదాడ ఎక్సైజ్ కార్యాలయం పరిధిలో కోదాడ, కోదాడ రూరల్, అనంతగిరి, చిలుకూరు, మునగాల, నడిగూడెం మండలాల పరిధిలో అధికారికంగా 24 మద్యం దుకాణాలు ఉండగా ఈ మండలాలలో ప్రతి గ్రామంలో పదుల సంఖ్యలో బెల్ట్ షాప్ లో ఉండడంతో పలు గ్రామాలలో పలుమార్లు వివాదాలు చోటు చేసుకుంటున్నా ఎక్సైజ్ అధికారులు కానీ పోలీసు అధికారులు కానీ ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలు కనిపించడం లేదు. దీనికి తోడు పట్టణంలోని కొన్ని మద్యం దుకాణాలకు ఎక్సైజ్ అధికారుల సహకార ఉండటంతో బహిరంగంగానే నిత్యం పెద్ద ఎత్తున మద్యం వాహనాల్లో రవాణా అవుతున్న ఎక్సైజ్, పోలీస్ శాఖలు పట్టించుకున్న దాఖలు లేవు. ఇటీవల కొన్ని మద్యం దుకాణదారుల మధ్యన నెలకొన్న వివాదం పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది. కోదాడ రూరల్ పరిధిలో మూడు మద్యం దుకాణాలు ఉండగా ఒకరు నిబంధన మేరకు మండలంలోని గుడిబండ గ్రామానికి దుకాణాన్ని బదలాయించుకున్నారు. దీంతో తమ గ్రామీణ ప్రాంతంలోని గ్రామాలలో బెల్ట్ షాపులకు తామే మద్యం సరఫరా చేయాలని ఇతరులు సరఫరా చేయటానికి వీల్లేదని ప్రైవేటు వ్యక్తులతో మద్యం రవాణాన్ని అడ్డుకోవడంతో వివాదం నెలకొంది. ఈ వివాదం కాస్త దుకాణా దారులు ప్రైవేటు వ్యక్తులను ఏర్పరచుకొని ఇతర దుకాణం దారుల సరఫరా అవుతున్న మద్యాన్ని అడ్డుకోవడంతో వివాదం మరింతగా పెరిగింది. కోదాడ పట్టణంలో దీర్ఘకాలికంగా మద్యం సిండికేట్ గా తమ వ్యాపారాలు కొనసాగిస్తున్న వ్యక్తుల మధ్యనే నేడు ఆధిపత్యం మొదలైంది అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో సిండికేట్ లో క్రియాశీలకంగా వ్యవహరించిన వ్యక్తికి చెందిన దుకాణం నుండి సరఫరా అవుతున్న మద్యాన్ని రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడంతో వివాదం తారా స్థాయికి చేరినట్లు అయ్యింది. కొన్ని మద్యం దుకాణాలు ప్రైవేట్ వ్యక్తులను ఏర్పాటు చేసుకొని గ్రామీణ ప్రాంతాలలోని బెల్ట్ షాపులలో తనిఖీల పేరిట హల్ చల్ చేస్తున్న ఎక్సైజ్ అధికారులు మాత్రం తమకు తెలియదని చెప్తున్నారు. వివాదం కొనసాగుతున్నడంతో మధ్యవర్తిత్వానికి అధికారులు, రాజకీయ నాయకుల చుట్టూ కొందరు దుకాణదారులు ప్రదర్శనలు చేస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. దీర్ఘకాలికంగా ఆయా గ్రామాలలోని బెల్ట్ షాపు నిర్వాహకులతో తో తమకు పరిచయాలు ఉన్నందున వారికి పెద్ద ఎత్తున అరువులు ఇచ్చినందున తమ మద్యాన్ని విక్రయిస్తామని కొందరు దుకాణదారులు పట్టుబడుతున్నట్టు తెలుస్తుంది. సదరు దుకాణదారులకు ఎక్సైజ్ పోలీస్ శాఖ అధికారులతో పాటు ఇతరుల వలన ఏదైనా ఆర్థిక నష్టం జరిగినట్లయితే తామే భరిస్తామని సదర్ బెల్ట్ షాప్ నిర్వాహకులకు హామీ ఇస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికైనా గ్రామీణ ప్రాంతాలలో శాంతి భద్రతలకు భంగం కలిగించడంతోపాటు మద్యం మత్తులో విలువైన పని దినాలను కోల్పోతూ కుటుంబాలను ఇబ్బందులకు గురి చేస్తున్న బెల్ట్ షాపులపై చట్ట పరమైన చర్యలు తీసుకొని గ్రామాల నుండి మద్యం మహమ్మారిని తరిమికొట్టాలని పలు గ్రామస్తులు కోరుతున్నారు.

## పేద సామాన్య కుటుంబంలో జన్మించిన వ్యక్తికి అందైన గౌరవం.



**.. . రాజాపేట మార్చి 20 ప్రభాతవా**

రాజాపేట మండల కేంద్రానికి చెందిన పేద సామాన్య కుటుంబంలో జన్మించిన కొత్తకొండ భాస్కర్ కు అరుదైన గౌరవం దక్కింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని గుంతకల్ విక్టరీ ఫౌండేషన్ వారు ఈ అవార్డును అందజేసి సత్కరించారు. డాక్టర్ విజయ కుమారి బృందం ఉత్తమ గాయకుడిగా ప్రకటించి ప్రత్యేకంగా సన్మానించారు. ప్రశంసా పత్రం శాలువా పూలమాల జ్ఞాపిక అందజేసి గౌరవించారు. పాటలు పాడాలనే ఉత్సాహం చిన్నతనం నుండి ఉన్న కొత్తకొండ భాస్కర్ స్వతహాగా తన గాత్రాన్ని మెరుగుపరచుకొని అనేక వేదికల పైన ప్రతిభను చాటి ఎందరో గొప్ప గొప్ప వారి మననలు అభినం రాజపేట వాసిగా గర్వంగా చెప్పుకునే భాస్కర్ ను అనేకమంది అభినందించారు. అవార్డులతో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా




**మోటకొండూర్, మార్చి 20, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో 950 సర్వే నెంబర్ లో గల వ్యవసాయ భూములు, ఇండ్ల స్థలాలను 22తి త్మి 1908, శీవీగి త్మి 1977 ప్రకారం నిషేదిత జాబితా నుంచి తొలగించి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. అనంతరం సబ్ రిజిస్టర్ తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రాజేంద్రప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిరబోయిన నర్సింగ్ యాదవ్, జివిలికపల్లి వెంకటేష్, బోట్ల మహేష్, బాల్ద లింగం, నల్ల జహంగీర్, బాల్ద ఐలయ్య శ్రీకాంత్, ఎలేందర్, నాగులు, వీర నర్సయ్య, మైసయ్య, బాలకృష్ణ, పవన్ కళ్యాణ్, రాజు, వీరేశం, సిద్ధులు, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టును పరామర్శించిన ప్రభుత్వ విప్

**తుర్కపల్లి, మార్చి 20 ప్రభాతవార్త**



తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామానికి చెందిన సీనియర్ రిపోర్టర్ ఆరే నర్సింలు రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో ఆయనను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం తీసుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి, సర్పంచ్ దొంకెనిక వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ నారాయణరెడ్డి, వార్డు సభ్యులు కరుణాకర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు

## రాజకీయ పార్టీలతో అదనపు కలెక్టర్ సమావేశం

**ఆలేరు, మార్చి 20 ప్రభాతవార్త :**



యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఆలేరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె. వెంకా రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఆలేరు నియోజకవర్గ స్థాయి రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాబోయే ఏప్రిల్ 2026 నుండి డోర్‌టుడోర్ సర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. 2002 ఓటర్ల జాబితాలో ఉండి 2025 ఓటర్ల జాబితాలో కొనసాగుతున్న ఓటర్లను మ్యాపింగ్ చేయడం ఇప్పటికే ప్రారంభమైందని, ఇంకా మ్యాపింగ్ కాని ఓటర్లను గుర్తించేందుకు బి ఎల్ వో ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తారని తెలిపారు. ఈ ప్రక్రియలో సంబంధిత రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు (బి ఎల్ ఏ ) కూడా పాల్గొని పరిశీలించే అవకాశం ఉందని పేర్కొన్నారు. అందువల్ల అన్ని రాజకీయ పార్టీలు తమ తమ బ్లాక్ల ను నియమించుకోవాలని సూచించారు. ప్రజలు తమ ప్రాంతంలోని బి ఎల్ వో లకు సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.. ఈ సమావేశంలో స్థానిక తహసీల్దార్లు వి. ఆంజనేయులు , అశోక్‌తో రాజకీయ పార్టీల నాయకులు దూసరి మురళి, గంగుల శ్రీనివాస్, దూపాటి వెంకటేష్, మొరిగాడి శ్రీశైలం, పూజారి కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు

## గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కరించాలి



**తుర్కపల్లి, మార్చి 20 ప్రభాతవార్త**

గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కరించాలని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చిన్న కిష్టయ్య అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో 24 గంటలు అందుబాటులో ఉండి వైద్యం అందిస్తున్న గ్రామీణ వైద్యులపై ప్రభుత్వం దాడులు నిర్వహిస్తున్నారని అట్టి దాడులను ఖండించాలని తెలంగాణ అసెంబ్లీలో ఆర్ఎంపీ సమస్యలపై వివరించాలని ప్రభుత్వ విప్ ను కోరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల లక్ష్మయ్య గౌడ్, తుర్కపల్లి మండల అధ్యక్షుడు పెండెం రవి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శంకర్, ఈసీ మెంబర్ రాజకుమార్ ,గుండాల మండల అధ్యక్షుడు వెంకన్న, ఆలేరు మండల అధ్యక్షుడు శ్రీనివాస్, వలిగొండ మండల అధ్యక్షుడు సుధాకర్ ,తుర్కపల్లి మండల ఉపాధ్యక్షుడు బాలయ్య,, గ్రామీణ వైద్యులు పెంటయ్య,బొడ్డు కృష్ణ, శివయ్య, కృష్ణ, నాగేష్, తదితరులు పాల్గొన్నారు

## మతసామరస్యాన్నికి ప్రతీక ఇఫ్తార్ విందు

**రఘునాథపల్లి, మార్చి 20 ప్రభాతవార్త :**



ఇఫ్తార్ విందు మత సామరస్యానికి చాటుతాయని, హిందూ ముస్లింలు ఐకమత్యంతో ఉండాలని కాంగ్రెస్‌పార్టీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు మాజీ జెడ్పిటిసి సభ్యులు లింగాల జగదీశ్ చందర్‌రెడ్డి, జిల్లా నాయకులు గాదే మహేందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కోళ్లరవి గౌడ్ అన్నారు. సాయంత్రం రఘునాథపల్లి మండలకేంద్రంలోని మదిన మసీదులో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు మత సమావేశానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు.

## బిజెపి పార్టీకి బందెల సుభాష్ రాజీనామా

**ఆలేరు, మార్చి 20 ప్రభాతవార్త :**



ఆలేరు పట్టణానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు బందెల సుభాష్ పార్టీ క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు తెలిపారు. శుక్రవారం ఈ మేరకు బిజెపి పట్టణ అధ్యక్షులు నంద గంగేష్, జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్‌లకు సామాజిక మాధ్యమం ద్వారా తన రాజీనామా లేఖను స్వీకరించినట్లు పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా, రాష్ట్రంలో పార్టీ బలపడుతున్నప్పటికీ, స్థానిక స్థాయిలో కొందరు నాయకుల మధ్య గ్రూపు తగాదాలు ఉండటం వల్ల పార్టీ కార్యకర్తలు ఎదగలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పార్టీ కోసం కష్టపడే వారికి సరైన గుర్తింపు లేకపోవడం బాధాకరమని అన్నారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో సొంత పార్టీ నాయకుల నుంచే సహకారం అందకపోవడం ఎంతో విచారకరమని, ఈ పరిస్థితుల దృష్ట్యా తాను పార్టీకి రాజీనామా చేయాల్సి వచ్చిందని బందెల సుభాష్ తెలిపారు.

## తిమ్మాపురం పాఠశాల పరిశీలన..

## మానిటరింగ్ టీం సంతృప్తి

జాజిరెడ్డిగూడెం మార్చి 20 (ప్రభాత వార్త):

మండలంలోని తిమ్మాపురం ప్రాథమిక పాఠశాలను జిల్లాస్థాయి మానిటరింగ్ టీం సందర్శించి విద్యా కార్యకలాపాలను



సమీక్షి ంచింది. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలను, పాఠశాలలో నిర్వహిస్తున్న వివిధ రికార్డులను, విద్యార్థుల జవాబు పత్రాలను, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. పరిశీలన అనంతరం పాఠశాల నిర్వహణపై మానిటరింగ్ టీం సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు మంచి ప్రతిభ కనబరుస్తున్నారని, పాఠశాలలో శుభ్రత, నిర్వహణ కూడా మెరుగ్గా ఉన్నట్లు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానిటరింగ్ టీం సభ్యులు కోతి రమేష్, గుండేటి లక్ష్మణ్, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు జి. చంద్రారెడ్డి, ఉపాధ్యాయులు పి. రాములు, బి. శోభ, ఆర్. మల్లికార్జున గౌడ్, ఎస్. విజిత, ఎస్. శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి జిల్లా ఎస్పి నరసింహ.

తిరుమలగిరి మార్చి 20 ప్రభాతవార్త.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట జిల్లా ఎస్.పి నరసింహ శుక్రవారం నాడు తిరుమలగిరి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు, పోలీస్ స్టేషన్ పరిసరాలు పోలీస్ స్టేషన్లో నిర్వహిస్తున్న రికార్డ్స్ ఫిర్యాదుల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రాణాలిక కార్యక్రమంలో భాగంగా కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయాలని, రికార్డు త్వరితగతిన పూర్తి



చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ వారికి భరోసా కల్పించాలని సూచించారు. ప్రజా సమస్యలపై సమాచారం అందిన వెంటనే వేగంగా స్పందిస్తూ బాధితుల వద్ద నుండి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. సామాజిక కార్యక్రమాల ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని సైబర్ మోసాలు రోడ్డు ప్రమాదాలు మహిళల భద్రతపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. సిబ్బంది అందరూ జట్టుగా పనిచేసే మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఆయన వెంట తిరుమలగిరి ఎస్సై వెంకట్ రెడ్డి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## తిరుమలగిరి పట్టణంలో ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి ఎస్పి.

తిరుమలగిరి మార్చి 20 ప్రభాతవార్త.

తిరుమలగిరి మండల కేంద్రంలో రోడ్లను, ఎక్స్ రోడ్ సమీపాల జంక్షన్ లను, రోడ్డు ప్రమాద స్థలాలను పరిశీలించారు సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ. తిరుమలగిరి పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పునరుద్ధరించడానికి ప్రత్యేక కార్యచరణ ప్రత్యేక దృష్టి పెట్టామని ఆపరేషన్ రోప్ అనే కార్యక్రమం ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను గుర్తించి వేగవంతంగా వాటిని పునరుద్ధరించాలని సిఐ, ఎస్ఐ కు సూచించారు, మున్సిపల్ అధికారులతో సమన్వయంగా పనిచేసే తిరుమలగిరి పట్టణంలో ట్రాఫిక్ సమస్యలపై వేగంగా పనిచేయాలని అన్నారు. ప్రజలు వాహనదారులు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని కోరారు. వ్యాపారులు రోడ్డు ను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించవద్దని కోరారు, రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించడం వల్ల వచ్చి పోయే వాహనాలకు ఇబ్బంది కలిగి ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు. అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల ప్రజలను చైతన్యవంతం చేస్తున్నాము అన్నారు. ఎస్పి వెంట స్థానిక ఎస్ఐ వెంకట్ రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఎకో పార్క్ ఏర్పాటుకు నిధులు కేటాయించండి

### మంత్రి కొండా సురేఖకు ఎమ్మెల్యే జారె వినతి

అశ్వారావుపేట రూరల్, మార్చి 20 ప్రభాతవార్త:

నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో ఎకో పార్కు ఏర్పాటుకు నిధులు మంజూరి చేయాలని కోరుతూ రాష్ట్ర పర్యావరణ పరిరక్షణ, అటవీ అభివ ద్ధి, సాంకేతిక శాఖల మంత్రి కొండా సురేఖకు స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ వినతిపత్రం అందజేశారు. హైదరాబాదు పర్యటనలో ఉన్న



ఎమ్మెల్యే జారె మంత్రి కొండా సురేఖ చాంబరులో అమెను కలుసుకొని నూతనంగా ఏర్పాటు అయిన ఇటీవల నూతన మున్సిపాలిటీగా రూపుదిద్దుకుంటున్న అశ్వారావుపేట పట్టణంలో ప్రజలకు ప్రకృతి మధ్య విశ్రాంతి కల్పించేలా, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడేలా ఒక ఆధునిక ఎకో పార్క్ నిర్మాణం అత్యవసరమని ఎమ్మెల్యే వివరించారు. పట్టణీకరణ వేగంగా జరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు పచ్చని వాతావరణం అందించేందుకు ఇటువంటి పార్కులు కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ ఎకో పార్క్ ద్వారా యువతకు, వృద్ధులకు, పిల్లలకు ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు అవుతుందని, ఉదయాన్నే వాకింగ్, యోగా, వ్యాయామం చేయడానికి అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా పర్యాటకులను ఆకర్షించే విధంగా పార్క్‌ను అభివృద్ధి చేస్తే స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా ఊతం లభిస్తుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎకో పార్క్‌లో భాగంగా విస్తృతంగా పచ్చదనం పెంపుదల, ఔషధ మొక్కల తోటలు, పిల్లల కోసం ప్రత్యేక ఆట స్థలాలు, వాకింగ్ ట్రాక్‌లు, సైక్లింగ్ ట్రాక్‌లు, జలాశయాలు, పక్షుల సంరక్షణకు అనుకూలమైన ప్రదేశాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ప్రతిపాదించారు. అలాగే విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన పెంచేలా ప్రత్యేక విద్యా విభాగం ఏర్పాటు చేయాలనేది కూడా ఆయన విజన్‌గా వివరించారు.

## డిసిసి కార్యదర్శులుగా ముగ్గురి నియామకం

తల్లాడ, మార్చి 20, ప్రభాతవార్త



డిసిసి కార్యదర్శులుగా తల్లాడ మండలానికి చెందిన ముగ్గురిని నియమిస్తూ డిసిసి అధ్యక్షుడు నియామక పత్రాలు అందజేశారు. గత రెండు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ డిసిసి కార్యవర్గంలో జిల్లా వ్యాప్తంగా కార్యదర్శులను నియమించిన





నేపథ్యంలో వైరా మార్కెట్ కమిటి వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న కాపా సుధాకర్‌ను డిసిసి కార్యదర్శిగా నియమించారు. అలాగే నిన్నటి వరకు సొసైటీ డైరెక్టర్‌గా ఉన్న గోవిందు శ్రీనివాసరావును కూడా డిసిసి కార్యదర్శిగా నియమించారు. అంబేద్కర్‌నగర్ ఉప సర్పంచ్‌గా ఉన్న మర్సకట్ల బాబూరావు కూడా డిసిసి కార్యదర్శి జాబితాలో చోటు లభించింది. డిసిసి జంబో కార్యవర్గంలో సత్తుపల్లి నియోజకవర్గంలో ఉన్న తల్లాడ మండలానికి ముగ్గురిని ఎంపిక చేయడం పట్ల కాంగ్రెస్ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది.

## దమ్మపేటలో రోడ్డుకి ఇరువైపులా పిచ్చిమొక్కల తొలగింపు

### పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలి

దమ్మపేట, మార్చి 20 ప్రభాతవార్త:

దమ్మపేట ప్రధాన రహదారి మందలపల్లి పాల్వంచ రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలను డోజర్ సహాయంతో తొలగించే కార్యక్రమాన్ని పాలకవర్గ సభ్యులు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పంచాయతి కార్యదర్శి అనంత కుమార్ మాట్లాడుతూ రోడ్లపై





వాహన రాకపోకలకు ఆటంకం కలగడమే కాకుండా, ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి అని పిర్యాదులు అందడంతో పాటు, ఉదయం, సాయంత్రం వేళ వాకింగ్ చేసే ప్రజల భద్రతను మెరుగుపరచడానికి, ప్రమాదాలను నివారించే ఉద్దేశ్యంతో కార్యక్రమం చేపట్టామన్నారు. రోడ్డు ప్రక్కన గల వ్యాపార నిర్వాహకులకు రోడ్డు ప్రక్కన చెత్త, గాజు సీసాలు, ప్లాస్టిక్ బాటిల్స్ వేయకుండా చర్యలు తీసుకోవాలని అని తెలియజేశారు. తదనంతరం శివాలయం పేరంటాల చెరువు మధ్య గల రోడ్డుకు ఇరువైపులా పెరిగిన ముళ్ల కంపలు, పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, బత్తుల సాయి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండండి

### జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు

తల్లాడ, మార్చి 20, ప్రభాతవార్త

క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు సూచించారు. మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో శుక్రవారం సర్పంచ్ కటికి కిరణ్‌కుమార్ సమక్షంలో ఏర్పాటు చేసిన క్షయ వ్యాధి గుర్తింపు మహాక్యాంప్‌లో సుబ్బారావు మాట్లాడుతూ క్షయ వ్యాధిపై ఎలాంటి అపోహలు పెట్టుకోకూడదని, ప్రజలు అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలో క్షయ నిర్ధారణ క్యాంప్‌లు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్, సూపర్‌వైజర్ వై. సురేష్, ఎఎన్ఎంలు, జ్యోతి, త్రివేణి, టెక్నీషియన్ కనకరావు, ఆశా కార్యకర్తలు, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ హామీలు గాల్లోనే..

బీజేపీ ధర్నాతో గర్జ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన





**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై భారతీయ జనతా పార్టీ జిల్లా కేంద్రంలో శక్తివంతమైన ధర్నా నిర్వహించింది. రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగిన ఈ ఆందోళనలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక సమస్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ తెలంగాణ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు గొంగిడి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రజలను మోసం చేస్తూ కాలక్షేపం చేస్తున్నదని ఆరోపించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్ల పెంపు, రైతు భరోసా, యువతకు జాబ్ క్యాలెండర్, మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం, దళితులకు మూడు ఎకరాల భూమి వంటి కీలక హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని బీజేపీ నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జాయినపల్లి శ్యాంసుందర్ రెడ్డి, పట్నం శ్రీనివాస్, వేముల నరేష్, గూడూరు నరోత్తం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొప్పుల యాదిరెడ్డి, చంద మహేందర్ గుప్తా, కాదూరి అచ్చయ్య, జిల్లా కోశాధికారి సోమ నర్సయ్య, జిల్లా కార్యదర్శులు తడిసిన మల్లారెడ్డి, కమిటికారి కృష్ణ, లక్ష్మీనారాయణ, మేడి కోటేష్, వివిధ మోర్చాల అధ్యక్షులు, మీడియా కన్వీనర్ ఆకుతోట రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల ముందస్తు అరెస్టులు

- నిరసన అడ్డుకున్న పోలీసులు



**నల్గొండ, ప్రభాతవార్త మార్చి 20:** పాత బకాయిల జీతాలు వెంటనే విడుదల చేయాలని, కనీస వేతనం రూ.18,000 చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంత్రి క్యాంప్ కార్యాలయం ముట్టడికి బయలుదేరిన ఆశా వర్కర్లను నార్కట్పల్లి పోలీసులు శుక్రవారం తెల్లవారుజామున ముందస్తుగా అరెస్టు చేశారు. ఆశా కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుత నిరసనకు సిద్ధమయ్యారు. అయితే, పరిస్థితులు ఉద్రిక్తంగా మారే అవకాశముందని భావించిన పోలీసులు ముందస్తు చర్యగా వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు పోలీసుల చర్యను తీవ్రంగా ఖండించారు. తమ సమస్యలను పరిష్కరించాల్సిందిపోయి అరెస్టులు చేయడం సరైంది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాత బకాయిల చెల్లింపు, కనీస వేతనం అమలు వంటి అంశాలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వేముల అరుణ, తుమ్మల నాగలక్ష్మి, కొంపెల్లి సంధ్య, పన్నాల స్వాతి, విజయలక్ష్మి, బండారు సంధ్య, చిక్కుళ్ళ విమల, అల్లే కరుణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పర్యవేక్షణ

నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 20



నార్కెట్‌పల్లి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ సమీక్షించారు. నిర్మాణ స్థలాలను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ పనుల పురోగతిపై అధికారులు నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సెక్రటరీ రవి కుమార్, హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏ ఈ ) హిందు, జిల్లా ప్రతినిధి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. పనులు వేగవంతంగా కొనసాగుతున్నప్పటికీ, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని సర్పంచ్ స్పష్టం చేశారు. గ్రామ ప్రజలకు త్వరితగతిన గృహాలను అందించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. గ్రామంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయడంలో భాగంగా ఈ పర్యవేక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.

# ఎమ్మెల్యే వేముల వీరేశంకు ఘన సన్మానం

నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 20



నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకి మంత్రి హోదాతో పాటు ప్రభుత్వ విప్ బాధ్యతలు దక్కిన సందర్భంగా, ఏపీ లింగోటం కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు వేముల వీరేశంకి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి వ్రా ద య ు వ్రా ర్ వ క శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన చూపుతున్న కృషి, నాయకత్వ లక్షణాలు ఈ స్థాయికి తీసుకువచ్చాయని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజా సేవలో ఆయన మరింత రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ చెరువుగట్టు ధర్మకర్త గడ్డం పశుపతి, వర్డ్ మెంబర్లు మెడబోయిన కళ్యాణ్ యాదవ్, బొబ్బలి మల్లేష్, గద్దగుటి యాదగిరి, ఉగేపెల్లి ఆంజనేయులు, తండ సైదులు, కొత్తపేట స్వామి, గట్టిగుండ్ల వెంకన్న, మెడబోయిన అంజయ్య, గంజి రమేష్, ఇట్టబోయిన నరేష్, ఒరుగంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉగాది వేడుకలు....

**నార్కట్పల్లి ప్రభాతవార్త , మార్చి 20** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని నార్కెట్పల్లి మండ్ర చిన్న తుమ్మలగూడెం శివారులో గల అనంత స్వర్ణగిరిలోని శ్రీ పట్టాభిరామాలయం సహా మాండ్ర తిరుమలగిరి, ఉత్తటూర్, సూర్యనగర్, మాధయాడవల్లి గ్రామాల ఆలయాలలో పంచాంగ శ్రవణం కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అర్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యులు, మణికంఠాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించగా, ఉగాది నూతన సంవత్సరమైన ˆపరాభవ నామసం++లో వర్షపాతం, వ్యవసాయ పరిస్థితులు, గ్రామాల అభివృద్ధి, రాశి ఫలితాలు, దేశప్రపంచ పరిస్థితులు తదితర అంశాలపై విశ్లేషణాత్మకంగా వివరించారు. అలాగే రాజకీయ, సినీ, కళా రంగాలతో పాటు విద్యార్థుల భవిష్యత్తుపై కూడా ఆసక్తికరమైన సూచనలు చేశారు. కార్యక్రమంలో స్వర్ణ గిరి ఆలయ వ్యవస్థాపకులు ఇంద్ర లింగారెడ్డి భాగ్యమ్మ, ఆయా గ్రామాల సర్పంచులు దొండ రమేష్, కాళ్ళ రామకృష్ణ, యాదవ రెడ్డి, బోడ సత్యనారాయణతో పాటు చిరబోయిన నగేష్, జేరిపోతుల రమేష్, యాట కృష్ణయ్య, లింగాల రాజు, సాయి కుమార్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమంలో పాల్గొని రాశి ఫలాలు తెలుసుకొని స్వామి అమ్మవార్లను పూజించి తీర్థప్రసాదాలను స్వీకరించారు.



# ఎన్నికల ప్రత్యేక ఓటర్ జాబితా సవరణపై అవగాహన కార్యక్రమం

నార్కెట్‌పల్లి, ప్రభాతవార్త మార్చి 20



నార్కెట్‌పల్లి మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికలకు సంబంధించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (శీ।శీ), ఎలక్టోరల్ రోల్స్ సవరణ మరియు మ్యాపింగ్ ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎల్. వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ, ఓటర్ జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు, రాజకీయ పార్టీలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఓటరు వివరాలు సరిగ్గా నమోదు కావడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణలో పాటించాల్సిన నిబంధనలు, ఓటర్ జాబితా సవరణ విధానం, మ్యాపింగ్ ప్రక్రియపై అధికారుల ద్వారా వివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కె.వి. తరుణ్, అదనపు రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఏ. భవాని, బీఎల్ఓ సూపర్వైజర్లు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, సీపీఎం పార్టీ అధ్యక్షుడు చెరుకు పెద్దలు, బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, జనసేన పార్టీ అధ్యక్షుడు మారేడుల శివ, తెలుగుదేశం పార్టీ బోనగిరి పార్లమెంట్ మాజీ కార్యదర్శి లింగాల యాదయ్య, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బందారపు శివరాం ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

# స్టూడెంట్ జి 20 సమ్మిట్‌లో ఎంజీయూ విద్యార్థి ప్రతిభ

నార్కెట్‌పల్లి, ప్రభాతవార్త , మార్చి 20



మహాత్మా గాంధీ యూనివర్సిటీకి చెందిన ఐఎంబీఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థి మెగావత్ నితిన్, పాలమూరు విశ్వవిద్యాలయంలో నిర్వహించిన స్టూడెంట్ బి20 సమ్మిట్ - 2026లో విశేష ప్రతిభ కనబరిచారు. ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ విభాగంలో ఆయన ఎంపిక కావడం విశేషంగా నిలిచింది. జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు జరిగిన కఠినమైన ఎంపిక ప్రక్రియలో నితిన్ తన ప్రతిభను చాటుకుని ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ విభాగానికి ఎంపికయ్యారు. ఈ సమ్మిట్‌లో మహాత్మా గాంధీ యూనివర్సిటీ తరఫున ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ బాధ్యతలను కూడా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ కోఆర్డినేటర్ డా. మారం వెంకటరమణారెడ్డి నితిన్‌ను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రోగ్రాం ఆఫీసర్ రమేష్ మరియు ఇతర అధ్యాపకులు కూడా శుభాకాంక్షలు తెలియజేశారు. పాలమూరు యూనివర్సిటీకి చెందిన బి20 స్టూడెంట్ సమ్మిట్ - 2026 ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎల్. తిరుపతి, 2025 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. పి. శివకుమార్ సింగ్ మాట్లాడుతూ, విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను ప్రదర్శించాలని సూచించారు. నితిన్ సాధించిన ఈ విజయంతో మహాత్మా గాంధీ యూనివర్సిటీకి గౌరవం దక్కిందని విద్యావర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# అక్కెనపల్లి యాదయ్య మృతిపై సానుభూతి..

**నార్కట్పల్లి ప్రభాతవార్త , మార్చి 20**మృతిపై స్థానిక నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. నార్కట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రజలకు ఎప్పుడూ అండగా నిలిచే నాయకుడు బత్తుల ఉషయ్య , యాదయ్య గారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబాన్ని ఆదుకునే ఉద్దేశంతో ఉషయ్య. ఒక క్వింటా బియ్యం సహాయం అందజేశారు. ఈ సహాయం కుటుంబానికి కొంత ఉపశమనం కలిగిస్తుందని స్థానికులు పేర్కొన్నారు. ˇఅన్నా అంటే నేనున్నాను" అనే నినాదానికి తగినట్లుగా ఉషయ్య. ప్రతి సందర్భంలో ప్రజలకు అండగా నిలుస్తున్నారని గ్రామస్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏర్పుల మంజుల స్వామి, ఉప సర్పంచ్ సాగర్ రెడ్డి, మాగి కృష్ణ, జాల ముకుంద, భాష, పాక శబరినాథ్, ఉడతల వెంకన్న గౌడ్, అక్కెనపల్లి శీను, అక్కెనపల్లి లక్ష్మయ్య, అక్కెనపల్లి సత్తయ్య, అక్కెనపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.